

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 350 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 16, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5


పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# పెద్ద దేశం.. పేరుకేనా !




- బీహార్ ఎన్నికల ఫలితాలతో బేజారు
- మాయాజాలంలో ఫలితాల విడుదల
- ఈవీఎంల గందరగోళం ఇంకెంతకాలం
- ఫలితాలు లెక్కల్లో బోలెడు బొక్కలు
- ఎక్కడ క్లారిటీ లేని ఎన్నికల ఫలితాలు లెక్కలు
- ఈవీఎంలు దొంగిలించబడ్డాయా ?
- ఈవీఎంలు పొందుపరచబడిన స్ట్రాంగ్ రూములు ఎందుకు తెరిచారు
- సీసీటీవీ కెమెరాలు ఎందుకు మొసలి వేయబడ్డాయి
- రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం మరింత పోరాడాల్సి ఉంది
- ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం ఐక్య పోరాటాలు జరగాలి
- డాక్టర్ బరిగెల శివ






**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

దేశంలో ప్రజాస్వామ్యం పక్కదారి పట్టి ఖూనీ చేయబడుతుందని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు. ఈవీఎంల గందరగోళం ఇంకెంతకాలం కొనసాగుతుందో తెలియడం లేదన్నారు. జాతీయ ఎన్నికల కమిషన్ పూర్తిగా ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా మారిపోయిందని ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా ఫలితాలు తారుమారుగా వెళు తున్నాయని మండిపడ్డారు. ఇదేవిధంగా ఎన్నికలు కొనసాగితే భారతదేశ పరిస్థితి ఏంటి అంటూ నిలదీశారు. 2021లో జాతీయ ఎన్నికల కమిషన్ అధికారి నియామక ఎన్నిక రూపంలో మార్చబడిన చట్టాన్ని పూర్తిగా సవరించాలని పాత పద్ధతిలోనే జాతీయ ఎన్నికల కమిషనర్ నియామకం జరగాలని కమిటీ సభ్యుల్లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తప్పకుండా సభ్యుడిగా ఉండే విధంగా చట్ట సవరణ జరిగితే తప్ప దేశానికి రక్షణ లభించదన్నారు. ఎక్కడ చూసిన ఫలితాల లెక్కల్లో బోలెడు బొక్కలు ఉంటున్నాయని ఎక్కడ క్లారిటీ లేని ఎన్నికల ఫలితాలతో ప్రజల్లోనే కాకుండా ప్రజాస్వామ్యవాదుల్లో కూడా ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యం

- మిగతా 2లో..



2

## యువకుడిని కిడ్నాప్ చేసి గ్యాంగ్‌రేప్ చేసిన నలుగురు యువతులు

పంజాబ్‌లో సంచలనం

## పౌరులకు బలమైన ఈసీ అవసరం

బీహార్ ఎన్నికలపై స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు

వివరాలు 2లో

## నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

అనుకోకుండా జరిగిన ప్రమాదమే

జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి

ప్రమాదంపై ఊహాగానాలు వద్దు: కేంద్ర హోంశాఖ



3



## 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు

ఈసీని అధికార పార్టీ శాఖలా మార్చేశారు

ప్రజల్లో ఈ భావన నానాటికి పెరుగుతోంది

సంస్థల పేరు మార్చే పోటీ మొదలైంది

సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్

ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు

3

## బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్

2

ఎస్ఐఆర్ పేరుతో ఓట్లు తొలగింపు

కాంగ్రెస్ సంచలన ఆరోపణలు



# బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్

**ఎస్ఐఆర్ పేరుతో ఓట్లు తొలగింపు**

**కాంగ్రెస్ సంచలన ఆరోపణలు**

**పాట్నా, నవంబర్15(జై భీమ్ న్యూస్ ):**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్?డీఏ ఘన విజయం సాధించిన వేళ కేరళ కాంగ్రెస్ సంచలన వ్యాఖ్యలు చేసింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 128 నియోజకవర్గాల్లో రిగ్గింగ్ జరిగిందని ఆరోపించింది. ఎన్?డీఏ గెలిచిన 202 అసెంబ్లీ నియోజకవర్గాల్లో, 128 స్థానాల్లో విజయం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) చేపట్టిన సమయంలో తొలగించిన ఓట్లు తర్వాత వచ్చిందని విమర్శించింది. ఓట్ల తొలగింపు డేటాను విశ్లేషించి, ప్రతి నియోజకవర్గంలోని గెలుపు మార్జిన్?తో పోల్చిన అనంతరం కాంగ్రెస్ ఈ ఆరోపణలు చేసింది.ఎస్ఐఆర్ నిర్వహించి కేంద్ర ఎన్నికల సంఘం నిజమైన ఓటర్లను ఏకపక్షంగా తొలగించిందని కాంగ్రెస్ ఆరోపించింది. "బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది. ఎన్ డీఏ గెలిచిన 202 స్థానాల్లో 128 సీట్లు ఎస్ఐఆర్-ఆధారిత ఓట్ల తొలగింపుల ద్వారా గెలిచింది. సుప్రీంకోర్టు ఆదేశించిన తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల తొలగింపు డేటాను మేము విశ్లేషించాం. ప్రతి నియోజకవర్గంలోని గెలుపు మార్జిన్ తో పోల్చాం. అప్పుడు తేడా స్పష్టంగా తెలిసింది. నిజమైన, జీవించి ఉన్న ఓటర్లను ఎస్ఐఆర్ కింద ఏకపక్షంగా తొలగించారు." అని కేరళ కాంగ్రెస్ ఎక్స్?లో పోస్ట్ చేసింది.ఈసీ విడుదల చేసిన డేటా సెట్?లో ఒక్క అక్రమ వలసదారుడు కూడా కనిపించలేదని హస్తం పార్టీ తెలిపింది. ఎస్ఐఆర్ పేరుతో ఎన్?డీఏ పేద, బడుగు, బలహీన వర్గాల ఓటర్లను తొలగించిందని ఆరోపించింది. ఎస్ఐఆర్ చేపట్టి బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్ నుంచి వచ్చిన అక్రమ వలసదారులను గుర్తించి ఓటర్ జాబితా నుంచి తొలగించాల్సి ఉందని పేర్కొంది. కానీ ఎన్నికల సంఘం విడుదల చేసిన మొత్తం డేటా సెట్ లో ఒక్క అక్రమ వలసదారుడు కూడా లేరని స్పష్టం చేసింది. భారత్ ప్రజాస్వామ్యానికి తల్లి అని ప్రధాని మోదీ గతంలో చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ఉదహరించింది. బీజేపీ గేమ్ ప్లాన్?ను ప్రజలు గ్రహించాల్సిన అవసరం ఉందని, లేదంటే భారతీయ జనతా పార్టీ ప్రతి పౌరుడిని ఓటరు జాబితా నుంచి తొలగిస్తుందని ఎద్దేవా చేసింది."నిజానికి జరిగింది ఎస్ఐఆర్ పేరుతో ఎన్?డీఏ పాలనలో బాధపడుతున్న పేద, దుర్బల ఓటర్లను తొలగించడానికి జరిగిన ఒక పెద్ద ప్రక్షాళన. పేదలను ఓటర్ జాబితా నుంచి తొలగించి, ఓట్లు వేయకుండా అడ్డుకున్నారు. ఆ తర్వాత దశలవారీగా ఎన్నికలు నిర్వహించారు. అసలైన ఓటర్ల స్థానంలో డమ్మీ బ్రెజిలియన్లను ఓటర్ జాబితాలో చేర్చుతారు. వారి తరపున ఓటు వేస్తారు. అలాగే ఎప్పటికీ ఎన్నికలలో బీజేపీ గెలుస్తూనే ఉంటుంది" అని కేరళ కాంగ్రెస్ విమర్శించింది.మరోవైపు ఈవీఎంలు, ఈసీపై మహాగఠ్ బంధన్ ఆరోపణలు గుప్పించడంపై ఎల్జేపీ(రామ్ విలాస్) పార్టీ అధినేత, కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్ మండిపడ్డారు. వారు తమ తప్పులను సమీక్షించుకోవడానికి సమయం కేటాయిస్తే మంచిదని ఎద్దేవా చేశారు. "మహాగఠ్ బంధన్ నాయకులు ప్రతి విషయంలోనూ తప్పులు వెతుకున్నారు. ఈవీఎం, ఈసీ అధికారులను నిందిస్తున్నారు. తప్పులు వెతకడానికే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. కాంగ్రెస్, ఆర్డేడీ తమ తప్పులను ఆత్మపరిశీలన చేసుకోవడం కోసం ఎక్కువ సమయం కేటాయిస్తే ఎన్నికల్లో మెరుగైన ఫలితాలను సాధించే అవకాశం ఉంది. పరిమితికి మించి వ్యక్తిగత వ్యాఖ్యలను ఏ బీహారీ కూడా సహించరు. దీని వల్ల మహాగఠ్ బంధన్ పదే పదే ఓటములను చవిచూస్తోంది" అని చిరాగ్ వ్యాఖ్యానించారు. కాగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్?డీఏ విజయకేతనం ఎగురవేసింది. 202 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ 89, జేడీయూ 85, చిరాగ్ పాసవాన్ పార్టీ 19, ఆర్ఎల్ఎం 4, హెచ్ఏఎం 5 సీట్లు గెలిచాయి. విపక్ష కూటమి 34 స్థానాలకే పరిమితమైంది. జంగిల్ రాజ్ నాటి చీకటి రోజులను గుర్తుచేసుకున్న ప్రజలు ఆర్డేడీ నేతృత్వంలోని మహాగఠ్ బంధన్ ను తిరస్కరించారు. ఆర్జేడీ 25 , కాంగ్రెస్ 6, లెఫ్ట్ పార్టీలు 3 స్థానాల్లో గెలిచాయి. ఎంఐఎం ఐదింట్లో పాగా వేసింది.

# పెద్ద 'దేశం' పేరుకే 'నా'!

మొదటి పేజీ తరువాయి

ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. బీహార్ ఎన్నికలు ముగిశాక ప్రతి నియోజకవర్గంలో ఈవీఎంల భద్రత కోసం ఏర్పాటు చేయబడిన స్ట్రాంగ్ రూమ్స్ ఎవరి ఆధీనంలో ఉన్నాయని అడిగారు. సీసీటీవీ కెమెరాల మధ్యలో జాగ్రత్తగా, భద్రంగా పొందుపరచబడిన ఈవీఎంలు మాయం? కాపాడడానికి కారణాలు ఏమిటని నిలదీశారు. స్వయంగా స్ట్రాంగ్ రూములలో పనిచేస్తున్న సీసీటీవీ కెమెరాలు మూసివేయబడడం రూములు తెరవబడడం విచిత్రంగా ఉందన్నారు. దేశం ఎటు పోతుందో ఎన్నికలు ఎలా జరుగుతున్నాయో ఎవరికీ అర్థం కావడం లేదన్నారు. ఎన్నికల జరగడానికి ముందే అధికార పార్టీ సునాయాసంగా, సజావుగా 76 లక్షల మందికి డబ్బులు పంచడం అది కూడా అధికారికంగా అకౌంట్స్ లలో వేయడం విచిత్రంగా ఉందన్నారు. ఎన్నికలు జరిగిన విధానంలో బోలెడు లోపాలు ఉన్నాయని ప్రతిపక్షవాదులు ప్రజాస్వామ్యవాదులు రాజ్యాంగ పరిరక్షణ వాదులు ఆధారాలతో సహా బహిర్గతం చేస్తున్నప్పటికిని ఎన్నికల కమిషన్ కండ్లు మూసుకున్నట్టుగా వ్యవహరిస్తుండడం దేశ భవిష్యత్తును నాశనం చేయడమేనన్నారు. ఎన్నికలు అనగానే బాంబు బ్లాస్ట్ లు జరుగుతుండడం 11 సంవత్సరాలుగా చూస్తూనే ఉన్నామన్నారు. కారణాలు ఉండవు ఆధారాలు ఉండవు ఎందుకు జరుగుతున్నవో ఎవరికీ అంతు పట్టదు పైగా మతాల పైన జాతులపైన నెట్టివేస్తూ దానిని అడ్డం పెట్టుకొని దేశాన్ని రక్షిస్తున్నామని ఇంకెంత కాలం ప్రజలను మభ్యపెడతారో ఏం అర్థం కావడం లేదన్నారు. ఎన్నికలు జరిగిన విధానంపై భారత దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ బీహార్ ఎన్నికలు సుజావుగా సాగలేదని స్పష్టం చేశారు. బీహార్ ఎన్నికల ఫలితాలపై క్షేత్రస్థాయిలో పున:సమీక్ష నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీతో పాటు మిత్రపక్షాలు కలిసికట్టుగా పోరాటం చేస్తూ అసలు నిజాలను వెలుగులోనికి తెచ్చి దేశ ప్రజల ముందు ఉంచడానికి తీవ"్రంగా కృషి చేయాల్సి ఉందని తెలిపారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ మరింతగా పోరాటం చేయాల్సి ఉందని ఎన్నికల ఫలితాల్లో జరిగిన లోపాలను బట్టి దేశ ప్రజలు ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. ఎన్నికల ఫలితాలతో పాటు ఓట్లు లెక్కించిన లెక్కలను నియోజకవర్గాల వారీగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పోలైన ఎన్నికలకు ఫలితాల్లో లెక్కించిన ఎన్నికలకు ఏమాత్రం పొంతన లేకుండా పోవడం ఎన్నికలు జరిగిన విధానంపై దేశ ప్రజల్లో క్షేత్రస్థాయి అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఎన్నికల కమిషన్ పక్షపాతం చూపిస్తుందని అధికార పార్టీ చేతిలో కీలుబొమ్మగా మారిపోయి ఎన్నికల విధానాలను అప్రతిష్టపాలు చేస్తుందని దానికి బిహార్ ఎన్నికల విధానమే మంచి ఉదాహరణగా భావించాలన్నారు. ఎన్నికలు మొత్తం పైస చుట్టే తిరుగుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. దేశంలో ఎన్నికల కమిషన్ విధానంతో పాటు ఎన్నికలు జరుగుతున్న విధానం పాత పద్ధతిలోనికి మారితే తప్ప దేశ భవిష్యత్తుకు రక్షణ ఉండదని స్పష్టం చేశారు. 150 కోట్ల జనాభా గలిగిన అతిపెద్ద భారతదేశం రెండు విభాగాలుగా విభజింపబడాలని అప్పుడే దేశానికి రక్షణ లభిస్తుందన్నారు. ఎన్నికలు అనగానే పేలుళ్లు వస్తుండడం భరించరాని మోసంలా భావించాలన్నారు. సాధారణ ప్రజలను పేలుళ్లతో చంపేయడం ఇది ఎక్కడి నేరమో అర్థం కావడం లేదన్నారు. ఎక్కడ దాడులు జరిగిన ఎక్కడ బాంబులు పేల్చబడిన దానిని ఐఎస్ఐ తీవ్రవాదుల కుట్ర అంటూ, ముస్లిం కులస్తులపై నెట్టివేయడం కేంద్ర ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయిందని తీవ్రంగా విమర్శించారు. 12 సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న కేంద్ర ప్రభుత్వం అధికారం చేతుల్లో పెట్టుకొని పలు సందర్భాల్లో జరుగుతున్న పేళ్లు, దాడుల విధానాలపై విచారణ వివరాలను దేశ ప్రజలకు ఎందుకు తెలియజేయడం లేదన్నారు. అంతా అయోమయంలో దేశ పరిస్థితులు ముందుకు సాగుతున్నాయని అభివృద్ధి అనే మాటే లేదని దేశం వెనుకబాటుతనానికి ఎన్నికల విధానం పూర్తిగా తోడ్పడుతుందని ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను పరిగణలోనికి తీసుకుని పసిగట్టాలన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికలు ప్రభుత్వాల ఆధీనంలో జరిగాక రాజ్యాంగ రక్షణ ఎలా సాధ్యమవుతుందని అన్నారు. మొదటినుండి రాజ్యాంగాన్ని గౌరవించని ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే అది బిజెపి అని పైకి మాత్రమే రాజ్యాంగాన్ని రక్షిస్తామంటూ అంతర్భాగంలో రాజ్యాంగ మూలాలను మొత్తం సమూలంగా నాశనం చేసే విధంగా ఒక్కొక్క చట్టాన్ని సవరణ రూపంలో రూపొందిస్తూ దేశ భవిష్యత్తును కాలరాస్తున్నారన్నారు. దేశ అభివృద్ధి కోసం పాటుపడాల్సిన ప్రభుత్వాలు పాటించాల్సిన విధివిధానాలు ఇవేనా అంటూ నిలదీశారు. బీహార్లో మొత్తం ఓట్ల సంఖ్య 7 కోట్ల 42 లక్షలు ఉండగా వీటిలో పోలైన ఓట్ల శాతం 66.91 కాగా దాన్నిబట్టి 5 కోట్ల 18 లక్షల మంది ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నట్లుగా ఆధారాలు వెల్లడిస్తున్నప్పటికిని ఓట్ల లెక్కింపు రోజు ఎన్నికల అధికారులు లెక్కించిన ఓట్లు 7 కోట్ల 45 లక్షలకు ఎలా చేరువయ్యాయో ఎన్నికల కమిషనర్కే కాదు రాజకీయ ప్రతిపక్ష నేతలకు కూడా ఏమాత్రం అర్థం కాకుండా పోతుందని దీనిని తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. 23.8 శాతం ఓట్లు దక్కించుకున్న ఆర్జెడికి దక్కిన సీట్లు 26 కాగా 20.5 శాతం ఓట్లు దక్కించుకున్న బిజెపి 90కి పైన సీట్లు గెలుపొందడం విచిత్రంగా ఉందన్నారు. కేవలం 19 శాతం ఓట్లతో జేడీయూ 80కి పైగా సీట్లు గెలవడం మరింత విచిత్రంగా ఉందన్నారు. 8.75 శాతం ఓట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఐదే(5) సీట్లు రావడం భయంకరమైన మోసం అన్నారు. లోక్ జనశక్తి వాళ్లకు కేవలం 5 శాతం ఓట్లకే 19 సీట్లు గెలుపొందడం వెనకాల ఈవీఎంల ట్యాంపరింగ్ జరగలేదా అంటూ నిలదీశారు. బీహార్ ఎన్నికలపై సోషల్ మీడియాలో వస్తున్న వాస్తవ అవాస్తవాలను పరిగణలోనికి తీసుకొని ఎన్నికల కమిషన్ దేశ ప్రజలకు బీహార్ ఎన్నికల ఫలితాలపై శ్వేత పత్రం విడుదల చేసి నిజాయితీని కనపరచాలని డిమాండ్ చేశారు. సంవత్సరాలు గడుస్తున్న ఎన్నికల నియమావళి ఎన్నికలు జరుగుతున్న సరళిలో మార్పులు రాకపోతుండడం ప్రభుత్వ పక్షానికి అనుకూలంగా ఎన్నికల కమిషన్ తోడ్పాటును అందిస్తుందని దేశ ప్రజలు బలంగా నమ్ముతున్నారని అన్నారు. రాజ్యాంగ పరిధిలో ప్రజాస్వామ్య పరిధిలో సుప్రీంకోర్టు నియమాల పరిధిలో జరగాల్సిన ఎన్నికలు దేశ ప్రజలను బూరడి కొట్టిస్తూ దేశ ప్రజలను బోల్తా కొట్టిస్తూ కరుకు నోట్లో పంచుతూ ఎన్నికలు నడిపిస్తుండడం, ఓట్ల చోరీకి పాల్పడుతూ ఎన్నికలు నడిపిస్తుండడం, ఓటర్ లిస్టులో జాబితాలను పూర్తిగా మార్చి వేస్తుండడం, స్ట్రాంగ్ రూములలో భద్రపరచబడుతున్న ఈవీఎంలు బయటకు పొక్కుతుండడం ఇవన్నీ గమనిస్తుండగా దేశంలో ఎన్నికల పద్ధతి మారాలి లేదంటే రెండు చిన్న దేశాలుగానైనా విభజింపబడాలని అలా జరిగితే తప్ప దేశానికి రక్షణ లభించదన్నారు. అప్రజాస్వామిక పద్ధతిలో జరుగుతున్న ఎన్నికల గెలుపోటములను నియంత్రించకుంటే భారతదేశపు పునాదులు పూర్తిగా కదిలించబడుతాయని మరొక్కసారి హెచ్చరించారు.




# బిహార్ బీజేపీలో తీవ్ర కలకలం..

**పార్టీ నుంచి కేంద్ర మాజీమంత్రి సహా ముగ్గురు సస్పెండ్**

**పాట్నా, నవంబర్15(జై భీమ్ న్యూస్):**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన తర్వాతి రోజే.. బీజేపీ సంచలన నిర్ణయం తీసుకుంది. బిహార్ ఎన్నికల సమయంలో.. బీజేపీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ముగ్గురు సీనియర్ నేతలను సస్పెండ్ చేయడం ఆ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర అలజడి రేపింది. ఇక సస్పెన్షన్ వేటు పడిన ముగ్గురిలో కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నేత ఆర్కే సింగ్ కూడా ఉండటం గమనార్హం. ఆర్కే సింగ్తోపాటు.. ఎమ్మెల్సీ అశోక్ అగర్వాల్, కతిహార్ మేయర్ ఉషా అగర్వాల్లపై వేటు పడింది.ఇక బిహార్ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయ ఇంఛార్జ్ అరవింద్ శర్మ ఈ ముగ్గురు నేతలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పార్టీకి నష్టం కలిగించినందుకు గాను.. వారిని ఎందుకు బహిష్కరించకూడదో వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశాలు జారీ చేశారు. ఆరా నియోజకవర్గం నుంచి గెలిచిన మాజీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి ఆర్కే సింగ్ .. 2024 లోక్సభ ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటి నుంచి బీజేపీ నాయకత్వంపై, బిహార్ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఇక మరీ ముఖ్యంగా బిహార్ బీజేపీలో కీలక నేత, బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి టార్గెట్గా విమర్శలు గుప్పించారు. ఎన్నికల వ్యూహకర్త, జన సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ చేసిన అవినీతి ఆరోపణలకు తోడు.. ఆర్కే సింగ్ కూడా సామ్రాట్ చౌదరిపై తీవ్ర విమర్శలు చేయడంతో ఈ చర్యలు తీసుకున్నారు. సామ్రాట్ చౌదరి, బిహార్ బీజేపీ చీఫ్ దిలీప్ జైస్వాల్ను.. హత్య నిందితులు అంటూ ఆర్కే సింగ్ అభివర్ణించడం తీవ్ర దుమారానికి కారణం అయింది. ఇలాంటి నాయకులకు ఓటు వేయడం కంటే.. నీళ్లలో మునిగి చావడం మంచిదని బిహార్ ఎన్నికలకు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఈ సందర్భంగా సామ్రాట్ చౌదరి.. చదువుకున్న చదువుపై వచ్చిన అనుమానాలను ఆయన నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా.. జేడీయూకు చెందిన గ్యాంగ్స్టర్, రాజకీయ నాయకుడు అనంత్ సింగ్ను టార్గెట్ చేస్తూ కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్కే సింగ్ తీవ్ర విమర్శలు చేసిన.. సామ్రాట్ చౌదరి, ఆర్కే సింగ్ కూడా తమ నియోజకవర్గాల్లో ఈ ఎన్నికల్లో విజయం సాధించారు.బిహార్ కేడర్కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన ఆర్కే సింగ్.. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర హెూం శాఖ కార్యదర్శిగా పనిచేశారు. 2013లో బీజేపీలో చేరిన ఆర్కే సింగ్.. 2014, 2019లో ఆరా నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచారు. 2014 నరేంద్ర మోదీ కేబినెట్లో.. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2024 లోక్సభ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. బీజేపీ తీసుకున్న ఈ సస్పెన్షన్ నిర్ణయం కేవలం తాత్కాలిక ప్రక్రియ మాత్రమేనని.. త్వరలోనే ఈ ముగ్గురినీ పార్టీ నుంచి బహిష్కరించనున్నట్లు బిహార్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

# పౌరులకు బలమైన ఈసీ అవసరం

**బీహార్ ఎన్నికలపై స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు**

**చెన్నై, నవంబర్15(జై భీమ్ న్యూస్):**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి. ముఖ్యంగా 202 సీట్లతో ఎన్డీఏ ఘన విజయాన్ని దక్కించుకోగా.. మహాగఠ్బంధన్ ఘోర పరాభవం పాలైంది. ఈ నేపథ్యంలో.. తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ తన ప్రత్యేక విశ్లేషణను ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. ఈ ప్రకటనలో ఆయన విజయం సాధించిన నితీష్ కుమార్కు అభినందనలు తెలుపుతూనే.. ఎన్నికల్లో గెలిచేందుకు తీవ్రంగా కష్టపడిన తేజస్వీ యాదవ్పై ప్రశంసలు కురిపించారు. మరోవైపు భారత ఎన్నికల సంఘం పని తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దీంతో ఈ విషయం కాస్తా జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. "బీహార్ ఎన్నికల్లో నిర్ణయాత్మక విజయం సాధించిన సీనియర్ నాయకులు నితీష్ కుమార్ గారికి నా అభినందనలు. బీహార్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆకాంక్షిస్తున్నాను. అదే విధంగా అలసిపోకుండా ప్రచారం చేసిన యువ నాయకులు తేజస్వి యాదవ్ను కూడా అభినందిస్తున్నాను" అని స్టాలిన్ మొదట పేర్కొన్నారు. ఆ తర్వాత ఫలితాలు ఈసీఐ దుశ్చర్యలను కడిగిపారేయవని చెప్పారు. ఈసీఐ ప్రతిష్ట ప్రస్తుతం పాతాళానికి చేరిందని చెప్పారు. ఈ దేశ పౌరులు ఒక బలమైన, నిష్పక్షపాతమైన ఎన్నికల సంఘాన్ని కోరుకుంటున్నారని వివరించారు. ఓడిపోయిన వారిలో కూడా విశ్వాసాన్ని నింపే విధంగా ఎన్నికల నిర్వహణ ఉండాలని స్టాలిన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీహార్ ఎన్నికల ఫలితాల ద్వారా అందరూ నేర్చుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన పాఠాలు ఉన్నాయని చెప్పిన సీఎం స్టాలిన్.. వాటిని విశ్లేషించారు. ఎన్నికల ఫలితాలు నాలుగు ప్రధాన అంశాలను ప్రతిబింబిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. అందులో ఒకటి సంక్షేమ పథకాల అమలని, రెండోది సామాజిక, సైద్ధాంతిక కూటములని తెలిపారు. ఇక మూడోది స్పష్టమైన రాజకీయ సందేశమని, నాలుగోది చివరి ఓటు పడే వరకు అంకిత భావంతో కూడిన నిర్వహణ ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఫలితాల నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలను ఇండియా కూటమి నాయకులు అర్థం చేసుకోగల సమర్థులు అని.. రాబోయే సవాళ్లను ఎదుర్కోవడానికి వ్యూహాత్మకంగా ప్రణాళికలు రూపొందించగలరని స్టాలిన్ విశ్వాసం వ్యక్తం చేశారు.ఒకవైపు విజేతను అభినందిస్తూనే.. మరోవైపు ఎన్నికల ప్రక్రియ యొక్క అత్యున్నత సంస్థ పని తీరుపై ఇంత తీవ్రంగా వ్యాఖ్యానించడం ద్వారా స్టాలిన్ దేశంలో ఎన్నికల సంస్కరణల ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఈ వ్యాఖ్యలు రాబోయే ఎన్నికల్లో విపక్షాల ఉమ్మడి వ్యూహం, ఈసీఐ పారదర్శకతపై దృష్టి పెట్టే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# యువకుడిని కిడ్నాప్ చేసి గ్యాంగ్‌రేప్ చేసిన నలుగురు యువతులు

## పంజాబ్‌లో సంచలనం

**జలంధర్, పంజాబ్ (జై భీమ్ న్యూస్)**

యువకుడిని కిడ్నాప్ చేసి గ్యాంగ్రేప్ చేసిన నలుగురు యువతుల దుశ్చర్య పంజాబ్ రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపుతోంది. బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియాలో ఈ విషయం పెద్ద చర్చగా మారి, నిందితులపై కఠిన చర్యల కోసం డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

**ఎలా జరిగింది..?**

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారంజలంధర్కు చెందిన నాలుగు యువతులు మద్యం మత్తులో రోడ్డుపై ఒంటరిగా నడుస్తున్న ఒక యువకుడిని బలవంతంగా కారు లోపలికి లాగి కిడ్నాప్ చేశారు. అనంతరం నగరానికి బయట ఉన్న నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి అతడిపై సామూహిక అత్యాచారం చేసినట్లు తెలుస్తోంది. అఘాయిత్యం అనంతరం బాధితుడిని రోడ్డుపై వదిలేసి నిందితులు అదృశ్యమయ్యారు. షాక్కు గురైన బాధితుడు సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

**పోలీసుల స్పందన**

ఘటనపై దర్యాప్తు ప్రారంభించినట్లు జలంధర్ పోలీస్ అధికారులు తెలిపారు.

**ఒక అధికారి చేసిన వ్యాఖ్య –**

"ఇలాంటి ఘటనలు అమ్మాయిలపైనే జరుగుతాయని అనుకునే వాళ్లం%ా% కానీ పురుషులపై కూడా గ్యాంగ్రేప్ జరగడం అబ్బురపరిచింది" %-% సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలకు గురైంది.

జెండర్ ఏదైనా సరే న్యాయం ఒకటేనని, నిందితులను కఠినంగా శిక్షించాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు.

**బాధితుడి పరిస్థితి**

వైద్యుల సమాచారం ప్రకారం బాధితుడి శారీరక స్థితి స్థిరంగా ఉన్నప్పటికీ, మానసిక ఒత్తిడితో బాధపడుతున్నందున కౌన్సెలింగ్ అందిస్తున్నారు.

**సమాజంలో పెరుగుతున్న ఆందోళన**

చిన్నారులు, మహిళలు, వృద్ధులుఎవరూ రక్షితంగా లేరని తరచూ చర్చ జరుగుతున్న తరుణంలో పురుషుడిపై ఇలాంటి దారుణం జరగడం మరింత ఆందోళన రేపుతోంది.

అత్యాచారానికి బారిన పడేటప్పుడు జెండర్, వయస్సు అనే భేదం ఏదీ లేదని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

**అనుకోకుండా జరిగిన ప్రమాదమే**
**జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి**
**ప్రమాదంపై ఊహాగానాలు వద్దు: కేంద్ర హెూంశాఖ**

**శ్రీనగర్,నవంబర్15(జై భీమ్ న్యూస్ ):**

శ్రీనగర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన భారీ పేలుడు ఉగ్రవాదుల దాడి కాదని.. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగిందని జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం పేలుడు పదార్థాల నుంచి నమూనాలు తీస్తుండగా ఈ విస్ఫోటనం సంభవించిందని.. ఈ ఘటనలో తొమ్మిది మంది మరణించగా, 29 మంది గాయపడ్డారని తెలిపారు. మరోవైపు పీపుల్స్-యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. కానీ డీజీపీ మాత్రం ఇది అబద్ధం అని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన భారీ పేలుడుతీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘోర దుర్ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మరణించగా.. 29 మంది గాయపడ్డారు. భారీ పేలుడు కారణంగా ఈ ఘటన వెనుక ఉగ్ర కుట్ర ఉండవచ్చు అనే ఊహాగానాలు వ్యాపించాయి. అయితే ఈ ఊహాగానాలను జమ్మూ కాశ్మీర్ డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) నలిన్ ప్రభావత్ పూర్తిగా తోసిపుచ్చారు. డీజీపీ నలిన్ ప్రభావత్ మీడియాతో మాట్లాడుతూ.. "ఈ పేలుడు ఉగ్రవాదులు చేసిన దాడి కాదు. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగింది" అని స్పష్టం చేశారు. పేలుడుకు సంబంధించిన పరిస్థితులను, దర్యాప్తు వివరాలను ఆయన మీడియాకు వివరించారు.నౌగామ్ పోలీస్ స్టేషన్‌లోని అధికారులు ఇటీవల హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఛేదించిన ఉగ్ర మాడ్యూల్‌కు సంబంధించిన కీలకమైన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో ఉన్న ఈ పేలుడు పదార్థాల నుంచి ఫోరెన్సిక్ పరీక్షల కోసం శాంపిల్స్ (నమూనాలు) తీస్తున్న సమయంలోనే ఊహించని విధంగా భారీ విస్ఫోటనం జరిగింది. ఈ ప్రమాదంలో పోలీస్ స్టేషన్ భవనం దెబ్బతినడమే కాకుండా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు, ఫోరెన్సిక్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే.. చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు అనుభవించినట్లు స్థానికులు తెలిపారు. అంతేకాకుండా పేలుడు ధాటికి శిథిలాలు, శరీర భాగాలు వందల మీటర్ల దూరం వరకు ఎగిరి పడ్డాయి.నౌగామ్ ఘటన ప్రమాదమే అని అధికారులు భావిస్తుండగా.. పీపుల్స్-యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. ఈ పీఏఎఫ్ఎఫ్ సంస్థ.. పాకిస్థాన్ ఆధారిత ఉగ్ర సంస్థ జైష్-ఎ-మహ్మద్‌కు అనుబంధంగా పని చేస్తుందని భద్రతా సంస్థలు గుర్తించాయి. అయితే డీజీపీ నలిన్ ప్రభావత్ ఈ ఉగ్ర సంస్థ చేసిన ప్రకటనను ఖండించారు. వారు కేవలం గందరగోళం సృష్టించడానికి, భయాందోళనలు రేకెత్తించడానికి మాత్రమే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తమ దర్యాప్తులో స్పష్టంగా ఇది సాంకేతిక కారణాల వల్ల జరిగిన ప్రమాదంగా తేలిందని ఆయన బలంగా చెప్పారు. ప్రస్తుతం గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. ఉగ్ర కుట్ర కోణంలోనూ దర్యాప్తు చేసినప్పటికీ.. ఈ పేలుడు ప్రమాద వశాత్తే జరిగినట్లు తేలిందని వెల్లడించారు. పేలుడుపై కేంద్ర హెూం మంత్రిత్వశాఖ శనివారం స్పందించింది. ఈ పేలుడు ధాటికి 9మంది మరణించగా, 32మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. ఈ ఘటనలో ఉగ్రకోణం ఉందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎంహెచ్ఏ వివరణ ఇచ్చింది. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందని, దీనిపై ఊహాగానాలు అనవసరమని కేంద్ర హెూం మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ లోఖండే స్పష్టం చేశారు.హరియాణాలోని టెర్రర్ మాడ్యూల్‌పై దర్యాప్తు చేస్తున్న సమయంలో భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు, రసాయనాల నిల్వలను స్వాధీనం చేసుకున్నాం. వాటిని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోని బహిరంగ ప్రదేశంలో భద్రంగా ఉంచాం. తరువాత వాటిని ప్రామాణిక, నిర్దేశిత విధానంలో ఫోరెన్సిక్, రసాయన పరీక్షకు పంపాం. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు ఉండడం వల్ల గత రెండు రోజులుగా ఈ ప్రక్రియ నిరంతరంగా జరుగుతూనే ఉంది. అయితే ఆ పేలుడు పదార్థాలు చాలా సున్నితమైనవి కావడం వల్ల, నిపుణుల పర్యవేక్షణలో వాటిని జాగ్రత్తగా నిర్వహిస్తున్నాం. అయితే నవంబర్ 14 రాత్రి 11.20 గంటల సమయంలో ప్రమాదవశాత్తు భారీ పేలుడు సంభవించింది. ఈ దురదృష్టకరమైన ఘటనలో 9 మంది ప్రాణాలు కోల్పోగా, 27 మంది పోలీసు సిబ్బంది, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ తీవ్రంగా దెబ్బతింది. చుట్టుపక్కల ఉన్న కొన్ని భవనాలు కూడా దెబ్బతిన్నాయి. పేలుడుకు గల కారణాలను పరిశీలిస్తున్నారు. దీనిపై ఊహాగానాలు అనవసరమని అన్నారు. ఇంతకు ముందు జమ్మూకశ్మీర్ పోలీస్ చీఫ్ నళిన్ ప్రభాత్ మాట్లాడుతూ, నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడు ప్రమాదవశాత్తు జరిగిందని, ఎలాంటి ఉగ్రదాడి జరగలేదని పేర్కొనడం గమనార్హం.ఇటీవలే దిల్లీలో ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 13 మంది మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రధాన కారణం వైట్‌కాలర్ టెర్రరిస్ట్ డాక్టర్ ఉమర్ మహ్మద్. వాస్తవానికి ఈ పేలుడుకు ముందే జమ్ముకశ్మీర్ పోలీసులు భారీ ఉగ్ర కుట్రను ఛేదించారు. హరియాణాలోని ఫరీదాబాద్ నుంచి అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో డా.ముజమ్మిల్, డా.అదీల్‌ను అదుపులోకి తీసుకున్నారు. దీంతో వారికి కారు ఇచ్చిన పుల్వామాకు చెందిన డాక్టర్ ఉమర్ మహ్మద్ భయపడ్డాడు. దీనితో అతడు ఎర్రకోట సమీపంలో కారుతో వచ్చి భారీ పేలుడు జరిపినట్లు పోలీసు వర్గాలు గుర్తించాయి. డీఎన్ఏ టెస్ట్‌లో ఉమర్ ఆ పేలుడులో మరణించినట్లు నిర్ధరణ కూడా అయ్యింది. ఈ కేసుపై ఇంకా దర్యాప్తు కొనసాగుతున్న వేళ, జమ్మూకశ్మీర్‌లో ఈ పేలుడు జరగడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.



# 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు

**ఈసీని అధికార పార్టీ శాఖలా మార్చేశారు**
**ప్రజల్లో ఈ భావన నానాటికి పెరుగుతోంది**
**సంస్థల పేరు మార్చే పోటీ మొదలైంది**
**సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్**
**ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు**

**పాట్నా, నవంబర్15(జై భీమ్ న్యూస్ ):**

బిహార్ ఎన్నికల ఫలితాల అనంతరం సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన ఆయన, తమను 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు చెబుతున్నారంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేయగా, ఉత్తర్‌ప్రదేశ్‌లో ఎన్నికలు మరో రెండేళ్ల సమయం ఉన్నా ఇప్పటి నుంచే అక్కడ రాజకీయాలు వేడెక్కుతున్నట్లు కనిపిస్తున్నాయి.లఖ్‌నవూలోని అధికార వ్యవస్థకు పోటీగా కొంతమంది నాయకులు ఇప్పుడు సంస్థల పేర్లు మార్చడానికే పోటీ పడుతున్నారని అఖిలేశ్ ఎద్దేవా చేశారు. ఎన్నికల సంఘాన్ని కూడా అధికార పార్టీ శాఖలా మార్చేశారన్న భావన ప్రజల్లో పెరుగుతోందని పరోక్షంగా అన్నారు. పేర్లు ప్రస్తావించకపోయినా, ఇటీవల ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల్లో ప్రజాభిమానాన్ని కోల్పోయిన నాయకులే ఇప్పుడు తిరిగి రాబోయే విజయాల కథలు రాస్తున్నారని ఆయన దుయ్యబట్టారు."లఖ్‌నవూలో పేర్లు మార్చడంలో పోటీ పెరిగిపోయింది. ఇప్పుడు ఎన్నికల సంఘానికీ వికాస్ అని పేరు పెట్టేశారట! గత ఎన్నికల్లో ఓడిపోయినవాళ్లు 24లో మేమే ఓడించాం. 27లో మేమే తొలగిస్తాం, సొంత పీడీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అంటూ కొత్త కథలు చెబుతున్నారు" అని అఖిలేశ్ పోస్ట్ చేశారు. ఇదే వ్యాఖ్యను ఆయన ఇటీవల జరిగిన ఒక బహిరంగ సభలో కూడా పునరుద్ఘాటించారు."ఫైజాబాద్ పేరును మార్చినట్టు, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా వికాస్ అని పిలుస్తున్నారు. కానీ ప్రజలు మోసపోరు. '24లో వారిని ఓడించాం 27లో మరింత బలంగా ఎదుగుతాం. పీడీఏ ప్రభుత్వం తెస్తాం' అని చెబుతుంటే ప్రజలు నమ్ముతున్నారా లేదా వారికి బాగా తెలుసు" అని ఇటీవల అన్నారు. అయితే ఇప్పుడు అఖిలేశ్ యాదవ్ వ్యాఖ్యల తర్వాత రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. అఖిలేశ్ యాదవ్ ఇప్పుడు స్పష్టంగా సమాజ్‌వాదీ పార్టీని 2027 సమరానికి సిద్ధం చేస్తున్నట్లు రాజకీయ నిపుణులు చెబుతున్నారు. తమ కోర్ ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడంతో పాటు, బీఎస్పీ ఖాళీ చేసిన స్పేస్‌ను ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నారని అభిప్రాయపడుతున్నారు.అయితే అంతకుముందు మరో పోస్ట్ పెట్టారు. బిహార్ ఎన్నికల ఫలితాలకు సంబంధించి మాట్లాడారు. బీజేపీ ఎన్నికల కుట్ర మరోసారి బయటపడిందని వ్యాఖ్యానించారు. అందుకే బిహార్‌లో వాళ్లు వాడిన ట్రిక్ బంగాల్, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్ సహా ఇతర రాష్ట్రాల్లో అది సాధ్యం కాదని తెలిపారు. ఇకపై అలాంటి ఆడనివ్వమని చెప్పారు. సీసీటీవీ లాగా, తమ పీపీటీవీ ఉంటుందని చెప్పారు. తమ వాచ్‌డాగ్ అప్రమత్తంగా ఉండి బీజేపీ ప్రణాళికలను అడ్డుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బీజేపీ ఒక పార్టీ కాదని, మోసమని ఆరోపించారు.ఇదిలా ఉండగా, బిహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయాన్ని సాధించింది. మొత్తం 243 స్థానాల్లో 202 సీట్లు గెలుచుకుని అధికారం దక్కించుకుంది. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ 89 స్థానాలతో అతిపెద్ద పార్టీగా నిలవగా, జేడీయూ 85, ఎల్జేపీ (రామ్ విలాస్) 19, హిందుస్థానీ అవామ్ మోర్చా (ఎస్) 5, ఆర్ఎల్ఎం 4 సీట్లు దక్కించుకున్నాయి. మహాగఠ్‌బంధన్ దారుణంగా నిరాశపరిచింది. ఆర్జేడీ 25, కాంగ్రెస్ 6, సీపీఐ(ఎంఎల్)2, సీపీఐ(ఎం) 1 స్థానాలను గెలుపొందాయి.

# ఎమ్మెల్యేలను గాడిలో పెట్టాల్సిన బాధ్యత మంత్రులదే

**మంత్రులతో మంత్రి నారా లోకేష్**



**అమరావతి, నవంబర్14(జై భీమ్ న్యూస్ ):**

టీడీపీలో నెలకొన్న వివాదాలకు అంతుదరి లేకుండా పోయిందన్నది వాస్తవం. ఎమ్మెల్యేలను కట్టడి చేసే బాధ్యతను మంత్రులకు, ఇంచార్జ్ మంత్రులకు చంద్రబాబు అప్పగించారు. అయితే.. ఇది సాధ్యమేనా? అనే ప్రశ్నలు తెరమీదికి వచ్చాయి. వాస్తవానికి ఇంచార్జ్ మంత్రుల మాటను కూడా ఎమ్మెల్యేలు పెద్దగా లక్ష్యం చేయడం లేదన్నది పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చ. ఇంచార్జ్ మంత్రులు వస్తున్నారంటేనే ఎమ్మెల్యేలు వారికి అందుబాటులో ఉండడం లేదు. ఒకవేళ నియోజకవర్గంలోనే ఉన్నా.. ఆరోగ్య కారణాలు చూపించి సమావేశానికి డుమ్మా కొడుతున్నారు. ఇలా.. ఇంచార్జ్ మంత్రుల మాట కూడా.. నాయకులు వినిపించుకోవడం లేదు. ఈ విషయాన్ని సదరు మంత్రులు ఇటీవల మంత్రి నారా లోకేష్ దృష్టికితీసుకువెళ్లారు. "మేం ప్రయత్నం చేస్తున్నాం. కానీ, వారు మాట వినడం లేదు." అని తేల్చి చెప్పారు. దీనికి నారా లోకేష్ తనదైన శైలిలో మంత్రం వేశారు. ఎమ్మెల్యేలను గాడిలో పెట్టాల్సిన బాధ్యత మంత్రులదేనని ఆయన కూడా తేల్చి చెప్పారు. ఈ క్రమంలో ఎవరైతే.. ఎమ్మెల్యేలు మాట వినడం లేదో వారి వివరాలను రహస్యంగా తన డ్యాష్ బోర్డుకు ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. వారి విషయాన్ని తాను చూసుకుంటానన్నారు. అంతేకాదు.. ఏయే విషయాల్లో ఎమ్మెల్యేలు వినిపించుకోవడం లేదు? ఎక్కడ దారి తప్పుతున్నారన్న విషయాన్ని స్పష్టంగా పాయింట్ల వారీగా చెప్పాలని సూచించారు. వాటికి సంబంధించి ఆధారాలను కూడా మంత్రులు ప్రొవైడ్ చేయాలని తెలిపారు. అంతేకాదు.. మంత్రులు పర్యవేక్షిస్తున్న తీరును కూడా తనకు వివరించాలని సూచించారు. "మీరు ఏర్పాటు చేసే సమావేశానికి సంబంధించిన అజెండా.. ఎవరెవరిని ఆహ్వానించారు? ఎవరు రావడం లేదు. ఎందుకు రాలేదు.. వంటి వివరాలను స్పష్టంగా పేర్కొనాలి." అని తేల్చి చెప్పారు. దీంతో మంత్రులకు కొంత ఊపిరి పీల్చుకున్నట్టు అయింది. ఇప్పటి వరకు సూత్రం లేని గాలిపటంగా ఉన్న వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఈ ఫార్ములా ఉప యోగ పడుతుందని భావిస్తున్నారు. మరి ఎమ్మెల్యేలు ఇకనైనా దారిలోకి వస్తారో లేదో చూడాలి.

# 141 స్థానాల్లో పోటీచేసి 25 సీట్లే గెలిచిన లాలూ పార్టీ

**సీమాంచల్,నవంబర్14(జై భీమ్ న్యూస్ ) :**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల వైచిత్రం గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈసారి సీట్ల రేసులో ఏకైక అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. కానీ ఓట్ల రేసులో నంబర్ 1 స్థానంలో ప్రతిపక్ష ఆర్‌జేడీ నిలవడం గమనార్హం. అత్యధికంగా 89 సీట్లను సాధించిన బీజేపీకి 20.8 శాతం ఓట్లే పడగా, 25 సీట్లకు పరిమితమైన ఆర్‌జేడీకి ఏకంగా 23 శాతం ఓట్లు పడ్డాయి. 2020 ఎన్నికల్లోనూ దాదాపు ఇంతే శాతం ఓట్లను లాలూ పార్టీ పొందింది. ఓట్ల శాతం చెక్కుచెదరనప్పటికీ, సీట్ల సంఖ్య భారీగా తగ్గిపోవడం అనేది ఆర్‌జేడీకి ఆందోళన కలిగించే అంశం. మొత్తం మీద బిహార్ అధికార పీఠం కోసం జరిగిన పోరులో మరోసారి లాలూ-తేజస్విలను దురదృష్టమే వెంటాడింది. విపక్ష మహా ఘట్బంధన్ కూటమికి పెద్ద దిక్కు ఆర్‌జేడీ. ఈసారి ఆ పార్టీ 143 సీట్లలో పోటీ చేయగా, 25 సీట్లనే గెలుచుకోగలిగింది. రాష్ట్రంలో 23 శాతం ఓట్లను ఆర్‌జేడీ పొందింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ 144 స్థానాల్లో పోటీచేసి, 75 సీట్లను కైవసం చేసుకుంది. ఆనాడు ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన ఆర్‌జేడీకి 23.11 శాతం ఓట్లు పడ్డాయి. ఈ లెక్కన గత ఎన్నికల కంటే ఈసారి లాలూ పార్టీకి ఓట్లు కొంతమేర తగ్గాయి. అయినప్పటికీ ఓట్ల వాటాలో నంబర్ 1 స్థానంలోనే నిలవడం విశేషం. ఓట్ల వాటా పెద్దగా చెక్కు చెదరనప్పటికీ, సీట్ల సంఖ్య 75 నుంచి 25కు తగ్గిపోవడం అనే అంశం ఆర్‌జేడీ వర్గాలను తీవ్ర నిరాశకు గురిచేసింది. 2010 అసెంబ్లీ ఎన్నికల్లో లాలూ పార్టీకి ఇంతకంటే దారుణంగా 22 సీట్లే వచ్చాయి. మళ్లీ ఈసారి అంతటి కనిష్ఠ స్థాయికి సీట్లు తగ్గిపోవడం లాలూ-తేజస్విలను షాక్‌లోకి నెట్టేసింది. కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో పోటీ చేసి దాదాపు 43 లక్షల ఓట్లను పొందింది. హస్తం పార్టీ గత ఎన్నికల్లో 19 సీట్లను సాధించగా, ఈసారి 6 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్‌కు 2010 అసెంబ్లీ ఎన్నికల్లో ఇంతకంటే అధ్వానంగా 4 సీట్లే వచ్చాయి.ఈ ఎన్నికల్లో ఆర్‌జేడీకి 1.15 కోట్ల ఓట్లు పడ్డాయి. బీజేపీకి దాదాపు 1 కోటి ఓట్లు పడ్డాయి. బీజేపీ కంటే ఆర్‌జేడీకి 15 లక్షల ఓట్లు ఎక్కువగా వచ్చాయి. బీజేపీకి అత్యధికంగా 89 అసెంబ్లీ సీట్లు వచ్చినా, ఆర్‌జేడీ కంటే తక్కువ ఓట్లు ఎందుకు పడ్డాయి అంటే, బీజేపీ 101 స్థానాల్లోనే పోటీచేయగా, ఆర్‌జేడీ 143 సీట్లలో పోటీ చేసింది. బీజేపీ కంటే 42 ఎక్కువ స్థానాల్లో పోటీ చేయడంతో ఆర్‌జేడీ సాధించిన ఓట్ల సంఖ్య పెరిగింది. బిహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో అధికార ఎన్‌డీఏ కూటమి 202 సీట్లు సాధించింది. ఇది నాలుగింట మూడు వంతుల మెజారిటీ. అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి 200 మార్కును దాటడం ఇది రెండోసారి. 2010 ఎన్నికల్లో ఏకంగా 206 సీట్లను సాధించిన రికార్డు దానికి ఉంది. ఈ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ ఐదు స్థానాలను, బహుజన్ సమాజ్ పార్టీ ఒక స్థానాన్ని గెల్చుకున్నాయి. ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ విస్తృత ప్రచారం చేసినప్పటికీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది.లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిహార్ ఎన్నికల ఫలితాలను తిరస్కరించారు. ఎన్నికల్లో ప్రారంభం నుంచి తమకు అన్యాయమే జరుగుతోందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని వెల్లడించారు.బిహార్ ఎన్నికల ఫలితాలు ఇలా ఎందుకొచ్చాయో తెలుసుకునేందుకు లోతుగా అధ్యయనం చేస్తామని కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలిపారు. దీని వెనుక దాగిన అసలు కారణాలను తెలుసుకొని తీరుతామన్నారు.బిహార్ ఎన్నికల ఫలితాలు అనేవి పట్టపగలు జరిగిన దోపిడీ లాంటివని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఆరోపించారు. కొందరు దొంగలు దాక్కొని దొంగతనానికి పాల్పడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.ప్రధానమంత్రి, కేంద్ర హెూంమంత్రి, ఎన్నికల సంఘం కలిసి పెద్ద ఎత్తున ఓట్ల దొంగతనానికి పాల్పడి బిహార్ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేశారు" అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ ఆరోపించారు.

# అతి తక్కువ మెజారిటీతో గెలిచిన పలువురు

**బిహార్ ఎన్నికల్లో కీల పరిణామం**



**సీమాంచల్,నవంబర్14(జై భీమ్ న్యూస్ ):**

ఎన్నికల్లో గెలిచి.. అధికారాన్ని చేపట్టాలి అంటే చాలా కష్టపడాలి. కొన్నిసార్లు సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ అంచనాలు అన్నీ మనవైపే ఉన్నా.. విజయం మాత్రం ప్రత్యర్థి వశమైన సంఘటనలు ఎన్నో ఉంటాయి. ఒకసారి విజయం సాధిస్తే.. 5 ఏళ్ల పాటు ఆ కుర్చీలో కూర్చునే అవకాశం ఉంటుంది. అయితే ప్రతీ ఎన్నికలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలై విజయానికి దూరమైన వారు చాలా మందే ఉంటారు. ఇక వారిపై గెలిచిన వారు మాత్రం ఊపిరి పీల్చుకుంటారు. స్వల్ప ఓట్లతో గెలిచినవారు అది తమ లక్ అనుకుంటే.. ఓడిన వారు మాత్రం.. తమ తలరాత అనుకుంటూ ముందుకు సాగుతారు. అయితే ప్రస్తుతం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇలాంటి సంఘటనలే పలు నియోజకవర్గాల్లో కనిపించాయి. ఈ బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కొన్ని చోట్ల.. ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుంచి.. తుది ఓటు లెక్క పూర్తయ్యే వరకు కొన్ని నియోజకవర్గాల్లో నువ్వా-నేనా అనే రేంజ్‌లో అభ్యర్థులకు ఓట్లు రావడం గమనార్హం. చివరికి స్వల్ప తేడాతోనే గెలిచిన వారు చాలా మంది ఉన్నారు. సందేశ్ నియోజకవర్గంలో ఆర్జేడీ అభ్యర్థి దీపు సింగ్‌పై జేడీయూ అభ్యర్థి రాధా చరణ్ సా.. కేవలం 27 ఓట్లతో గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. విజేతకు 80,598 ఓట్లు రాగా.. ఓడిపోయిన అభ్యర్థి 80,571 ఓట్లు సాధించారు. ఇక రామ్‌గఢ్ సీటులో బీజేపీ అభ్యర్థి అశోక్ కుమార్ సింగ్‌పై బీఎస్పీ అభ్యర్థి సతీష్ కుమార్ సింగ్ యాదవ్.. కేవలం 30 ఓట్లతో విజయం సాధించి శాసనసభలో అడుగుపెట్టనున్నారు. అయితే బిహార్ ఎన్నికల్లో బీఎస్పీకి ఏకైక విజయాన్ని అందించిన సీటు ఇదే కావడం గమనార్హం. ఇక అగియాన్ స్థానంలో సీపీఐఎంఎల్ అభ్యర్థి శివ్ ప్రకాష్ రంజన్‌పై బీజేపీ అభ్యర్థి మహేష్ పాశ్వాన్ 95 ఓట్లతో గెలిచారు. ఢాకా నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి పవన్ కుమార్ జైస్వాల్‌పై.. ఆర్జేడీ అభ్యర్థి ఫైసల్ 178 ఓట్లతో విజయం సాధించారు. ఇక ఫోర్బ్సగంజ్ సీటులో.. బీజేపీ అభ్యర్థి విద్యా సాగర్ కేశరిపై కాంగ్రెస్ నేత మనోజ్ బిశ్వాస్ 221 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.బిహార్‌లో ఏకపక్షంగా ఎన్డీఏ కూటమి రికార్డు స్థాయిలో 200కు పైగా స్థానాలు గెలుచుకుని అధికారాన్ని చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. మొత్తం 243 స్థానాల్లో 203 స్థానాల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించగా.. ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ కేవలం 35 స్థానాలకే పరిమితమై దారుణమైన పరాజయాన్ని చవిచూసింది. ఇక ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన సురాజ్ పార్టీ ఎక్కడా ప్రభావం చూపలేకపోయింది. మరోవైపు.. అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం).. సీమాంచల్ ప్రాంతంలో కొంతవరకు తమ ఉనికిని చాటుకుని 5 సీట్లతో.. ప్రాంతీయంగా ఓట్లను చీల్చగలిగింది.

# కమలాపూర్-అంబాలాలో మోరమ్ అక్రమ రవాణాపై భారీ దాడి





**తహసీల్దార్ సురేష్ నేతృత్వంలో తనిఖీలు**

**హన్మకొండ జిల్లా, నవంబర్ 16 (జై భీమ్ న్యూస్)**

కమలాపూర్ మండలం పరిధిలో మోరమ్ అక్రమ రవాణాపై అధికారుల దృష్టి కేంద్రీకరించింది. కమలాపూర్ తహసీల్దార్ సురేష్ సమాచారం ఆధారంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాముున వరకు అంబాల మార్గంలో దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా అనుమతి లేకుండా మోరమ్ తరలిస్తున్న పలువురు రవాణాదారులు పట్టుబడ్డారు. గత కొంతకాలంగా కమలాపూర్ నుంచి అంబాలా దిశగా మోరమ్‌ను రాత్రివేళల్లో అక్రమంగా తరలిస్తున్నారన్న ఫిర్యాదులు స్వీకరించామని, దీనిపై సర్వే చేయగా నిజమని బయటపడిందన్నారు. వెంటనే రెవెన్యూ సిబ్బందితో కలిసి పలు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి, ట్రాక్టర్లులారీలను ఆపి తనిఖీ చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో అనుమతిపత్రాలు లేకుండా మోరమ్ రవాణా చేస్తున్న 6 ట్రాక్టర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వారి మీద ఎంఎండిఆర్ చట్టం, సంబంధిత శాసనాల కింద కేసులు నమోదు చేసినట్లు తహసీల్దార్ వెల్లడించారు. అక్రమంగా మోరమ్ తవ్వకం, రవాణా వల్ల ప్రభుత్వానికి భారీగా ఆదాయం నష్టం కలుగుతోందని, పర్యావరణానికి హాని జరుగుతోందని సురేష్ తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో ఇటువంటి అక్రమ చర్యలను నిర్మూలించేందుకు రెవెన్యూ శాఖ నిరంతర తనిఖీలు, పహారా కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సురేష్ హెచ్చరిస్తూ అక్రమంగా మోరమ్ రవాణా చేసే వారెవరైనా కఠిన చర్యలు తప్పవు. రాత్రి పూట కూడా నిరంతర తనిఖీలు కొనసాగుతాయి. ప్రజలు కూడా దీన్ని అరికట్టడంలో భాగస్వాములు కావాలి అని అన్నారు. స్థానిక ప్రజలు అధికారులు తీసుకుంటున్న చర్యలను అభినందించారు. మండలంలో అక్రమ రవాణా పూర్తిగా నిర్మూలించాలని కోరుతూ పలు గ్రామస్తులు స్పందించారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 15 (జై భీమ్ న్యూస్)**

కొత్తగూడెం నియోజకవర్గంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో అతి పెద్ద స్థాయిలో నిర్వహిస్తున్న 'కొత్తగూడెం మెగా జాబ్ మేళా'ను యువత తప్పక సద్వినియోగం చేసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా సూచించారు. ఆదివారం (నవంబర్ 16) కొత్తగూడెం క్లబ్‌లో జరగనున్న ఈ మేళా ఏర్పాట్లను ఆయన సింగరేణి డైరెక్టర్ (పి అండ్ పి) కె. వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా మేనేజర్ షాలేం రాజు తదితర అధికారులతో కలిసి పరిశీలించారు. 65కు పైగా కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఈ మేళాలో ఇప్పటికే 4,500 మంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ చేయని వారికి 2 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక శ్రద్ధతో, సింగరేణి యాజమాన్యం సహకారంతో ఈ కార్యక్రమం సాధ్యమైందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగరేణి ఎస్ఓ-2 జిఎం కోటిరెడ్డి, ఏజిఎం (సివిల్) రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) మోహన్‌రావు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్య, గుర్తింపు సంఘ నాయకులు వట్టికొండ మల్లిఖార్జునరావు, కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, ఎండి యూసుఫ్, ధర్మరాజు, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**బెంగళూరు జై భీమ్ న్యూస్**

బెంగళూరు మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గం బిదరహళ్లిలో కొత్తగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే మంజుల అరవింద లింబవాలి సందర్శించారు. నిర్మాణ పనుల నాణ్యత, వైద్య వ్యవస్థను పరిశీలించి, అవసరమైన వైద్య పరికరాలు, సామాగ్రి అందించారు. గ్రామీణ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో ఈ కేంద్రాలు కీలకమని, అన్ని వ్యవస్థలు సక్రమంగా ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు. వచ్చిన రోగులతో మాట్లాడి సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామీణ మండల అధ్యక్షుడు హెచ్.ఎస్. పిల్లప్ప, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హనుమకొండలో జాబ్ మేళా ఏర్పాట్లు పూర్తి

**హన్మకొండ, నవంబర్ 18 (జై భీమ్ న్యూస్)**

జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో హనుమకొండలో జరగనున్న జాబ్ మేళా ఏర్పాట్లు పూర్తయ్యాయి. అపోలో ఫార్మసీ తరపున 10 ఖాళీల భర్తీకి నవంబర్ 18 ఉదయం 10 గంటలకు ఉపాధి కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగనున్నాయి. ఉద్యోగాలు:ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్, అప్రెంటిస్ షిప్. అర్హతలు:SSC, ఇంటర్, డిగ్రీ, డి/బి/ఎం-ఫార్మసీ. వేతనం: 12,000 నుంచి 25,000. రిజిస్ట్రేషన్, ధ్రువపత్రాల పరిశీలన డెస్కులు సిద్ధం. మరిన్ని వివరాలకు: 7893394393.

## జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో ఉచిత వైద్య, రక్తదాన శిబిరం

**వరంగల్, నవంబర్ 16 (జై భీమ్ న్యూస్)**

జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, నేత్ర పరీక్షా శిబిరం మరియు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం 10:30 గంటలకు వరంగల్ నగరంలోని 22వ డివిజన్, వాసవి కాలనీలోని ఇన్నర్ వీల్ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభం కానుంది. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్ జి. సంధ్యారాణి హాజరై శిబిరాన్ని ప్రారంభించనున్నారు. జర్నలిస్టులు మాట్లాడుతూ జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నగర ప్రజలు, యువత, సేవాభిలాషులు స్వచ్ఛందంగా పాల్గొని ఉచిత వైద్య సేవలు, నేత్ర పరీక్షలు చేయించుకోవడంతో పాటు రక్తదానంలో భాగస్వాములై శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. సంపాదకీయ గమనిక: భూగర్భ జలాల పరిరక్షణకు ఫారం పాండ్‌లు దోహదం. భక్తి, ఆరోగ్యం, సేవలు సమాజానికి స్ఫూర్తి. పత్రికా దినోత్సవ శిబిరం ప్రజలకు ఉపయోగకరం.

## చెరువుల ప్రాముఖ్యతను గుర్తించండి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో చెరువులు, కుంటల గుర్తింపుపై అధికారులతో సమావేశం**



**హనుమకొండ, నవంబర్ 15 (జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని చెరువులు, కుంటల ప్రాముఖ్యతను గుర్తించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సాగునీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఫారెస్ట్ అధికారి లావణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో తడి నేలలు (వెట్ ల్యాండ్స్)ను గుర్తించి వాటి పరిరక్షణకు త్వరగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం కోసం బుధవారం నాటికి నివేదికను సాగునీటిపారుదల అధికారులు అందజేయాలన్నారు. జియో శాటిలైట్ ఇమేజెస్ ద్వారా జిల్లాలో 267 చెరువులు, కుంటలు గుర్తించబడ్డాయని అన్నారు. జాబితాలో ఉన్న మేరకు 267 చెరువులు, కుంటలను స్థానిక పంచాయతీ కార్యదర్శితో పాటు సాగునీటిపారుదల శాఖ అధికారులు సందర్శించి వివరాల నివేదికను సమర్పించాలన్నారు. ప్రాధాన్యత క్రమంలో వంద ఎకరాల విస్తీర్ణం కలిగిన జిల్లాలోని 11 చెరువులను సాగునీటి పారుదల శాఖ డీఈలు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత ఫార్మాట్‌లో సమగ్ర వివరాలను అందజేయాలన్నారు. చెరువులు, కుంటలు ఉన్న భూములు ఎలాంటివి, నీటి సామర్థ్యం ఎంత, అక్కడి ప్రత్యేకతలు, తదితర అంశాలను తెలియజేస్తూ నివేదికను అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి లావణ్య సర్వేకు సంబంధించిన అంశాల గురించి అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, సాగునీటిపారుదల డిఈ రామ్మోహన్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

**హైదరాబాద్,నవంబర్14(జై భీమ్ న్యూస్) :**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ కీలక నేతలు దిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్? గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్? ఎమ్మెల్యే నవీన్ ?యాదవ్? రాహుల్? గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్? యాదవ్?కు రాహుల్? గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్? గౌడ్?, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్?? తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

## వరంగల్ జిల్లా మైనారిటీ సంక్షేమంపై చర్చలు



**వరంగల్, నవంబర్ 15 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ తారిఖ్ అన్సారిని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, డీసీపీ అంకిత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. మైనారిటీల సంక్షేమ పథకాల పురోగతిపై చర్చలు జరిగాయి. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్, సి.ఎం. ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్, ఇందిరా మహిళా శక్తి పథకం తదితరాలపై కలెక్టర్ సమగ్ర నివేదిక అందించారు. ఛైర్మన్ అమలును అభినందించారు. కమిషన్ సభ్యుడు దర్శన్ సింగ్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి టి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులను గౌరవించాలి - కలెక్టర్ డా. సత్య శారద





**వరంగల్, నవంబర్ 15 (జై భీమ్ న్యూస్)**

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా చౌరస్తా నుంచి పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వరకు వాకతాన్ (ర్యాలీ) నిర్వహించారు. కలెక్టర్ డా. సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు. వృద్ధుల గౌరవం మన సంప్రదాయమని, వారి అనుభవాలు యువతకు స్ఫూర్తినిస్తాయని ఆమె అన్నారు. తల్లిదండ్రుల పోషణ చట్టం కింద నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టోల్‌ఫ్రీ: 14567. 400 మందికి పైగా పాల్గొన్నారు. సంపాదకీయ గమనిక:లిలి ఈ వార్తలు ప్రజల సంక్షేమం, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక న్యాయం వైపు ప్రభుత్వ చర్యలను ప్రతిబింబిస్తున్నాయి. యువత జాబ్ మేళాలను, ప్రజలు వయోవృద్ధుల హక్కులను సద్వినియోగం చేసుకోవాలి.



# రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై ధర్మయుద్ధం - జాజుల శ్రీనివాస్ గౌడ్



### కేయూలో బీసీల ధర్మ పోరాట దీక్ష ముగింపు

**హన్మకొండ, నవంబర్ 15 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల కోసం ధర్మయుద్ధం జరుగుతోందని, బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళితే కాంగ్రెస్‌ను బీసీలు ఎప్పటికీ నమ్మరని బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. కేయూ క్యాంపస్‌లో ఆరు రోజులుగా కొనసాగిన బీసీల ధర్మ పోరాట దీక్షలు శనివారం ముగిశాయి. దీక్ష ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ గౌడ్ తీవ్ర స్థాయిలో ప్రభుత్వ-కేంద్ర విధానాలను తప్పుపట్టారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాలు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికగా మారాయన్నారు. బీసీ రిజర్వేషన్ల చట్టానికి రాజ్యాంగబద్ధత కల్పించకుండా ఎన్నికలకు వెళితే రాష్ట్రవ్యాప్తంగా బీసీలు అగ్గిరాజేస్తారని ఆయన స్పష్టం చేశారు. సీఎం వెంటనే అఖిలపక్షంతో ఢిల్లీ వెళ్లాలి - జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షంతో కలిసి ఢిల్లీకి వెళ్లి ప్రధానిని కలవాలని డిమాండ్ చేశారు. ప్రధాని సమయం ఇవ్వకపోతే ఇండియా కూటమి తరపున పార్లమెంట్ సమావేశాలను స్తంభింపచేయాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లును ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణకు ప్రయత్నించాలి, లేదంటే వేలాదిమంది బీసీలతో పార్లమెంట్‌ను దిగ్బంధించేందుకు సిద్ధం అవుతున్నామని హెచ్చరించారు. బీజేపీపై తీవ్ర విమర్శలు - దేశానికి 11 సంవత్సరాలుగా బీసీ ప్రధానిగా మోడీ పాలన సాగిస్తున్నా, బీసీల ఒక్క డిమాండ్ కూడా నెరవేర్చలేకపోయారని విమర్శించారు. బీజేపీ బీసీలకు వ్యతిరేక వైఖరి కొనసాగిస్తే జూబ్లీహిల్స్ ఫలితాలు వచ్చే ఎన్నికల్లో దేశవ్యాప్తంగా పునరావృతమవుతాయన్నారు. బీసీ ఉద్యమం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వేగం పుంజుకుంటోందని నాయకుడు తెలిపారు. సెప్టెంబర్ 18 రాష్ట్ర బంద్, నవంబర్ 6న విగ్రహాల వద్ద నిరసనలు, ఇటీవల 33 జిల్లాల్లో నిర్వహించిన ధర్మదీక్షలుఆల్ మూవ్‌మెంట్‌లతో బీసీలు ఏకమవుతున్నారని చెప్పారు. డిసెంబర్‌లో 'గల్లీ నుండి ఢిల్లీ వరకు' భారీ పోరాటం చేపడతామని ప్రకటించారు. కేయూ దీక్ష ముగింపు - బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, బీసీ జేఏసీ నాయకులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, డా. సంగాని మల్లేశ్వర్, డా. చిర్రరాజు గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్, వరంగల్ శ్రీనివాస్, భీమగాని యాదగిరి, మాదం పద్మజ దేవి, తమ్మేలా శోభరాణి, వేముల మహేందర్, డ్యాగాల శ్రీనివాస్, అజయ్ సింగ్, అన్వేష్, రాజశేఖర్, కాగితపు నాగరాజు, అనిల్, సుమన్ రాజ్, నితిన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో నవంబర్ 28న 'గీతన్నల రణభేరి'

### వేలాదిగా తరలిరావాలంటూ రాష్ట్రాధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ పిలుపు



**హన్మకొండ, నవంబర్ 15 (జై భీమ్ న్యూస్)**

కల్లుగీత కార్మికుల హక్కుల సాధన కోసం నవంబర్ 28న సూర్యాపేటలో జరగనున్న భారీ ప్రదర్శన, బహిరంగ సభలో రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది గీత కార్మికులు తరలిరావాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ పిలుపునిచ్చారు. శనివారం హన్మకొండ జిల్లా మడికొండ గ్రామంలో జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా 2వ మహాసభలో పాల్గొన్న రాష్ట్రాధ్యక్షుడు రమణ జెండా ఆవిష్కరణ చేసి, అనంతరం కాజీపేట చౌరస్తా నుండి మడికొండ సభా ప్రాంగణం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - 29-30 తేదీల్లో జరిగే ప్రతినిధుల మహాసభలో గీత కార్మికుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. 1957లో ఏర్పడిన కల్లు గీత కార్మిక సంఘం 68 ఏళ్ల ప్రయాణంలో అనేక పోరాటాల ద్వారా సొసైటీలు, టి.ఎఫ్.టిలు, పెన్షన్, ఎక్స్‌గ్రేషియా వంటి హక్కులు సాధించుకున్నప్పటికీ, ఇంకా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న గీత వృత్తిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన రమణ, గీత కార్మికులకు పెన్షన్‌ను రూ.4,000కు, ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచాలని, ప్రమాద నివారణ కోసం 'కాటమయ్య రక్షణ కవచం' తక్షణం అందించాలని, పెండింగ్ ఉన్న ఎక్స్‌గ్రేషియా మొత్తాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ - సూర్యాపేట సభకు జిల్లా నుండి పది వేల మంది గీత కార్మికులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి గౌడ్, సామాజిక వేత్త చిలివేరు సమ్మి గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, కోతి సాంబరాజు, బండి రంజిత్, రాజేందర్, మోటపోతుల రాజు, జనగాని సాయి కుమార్, చింత మధు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ విశ్వవిద్యాలయం ఆచార్య ఎన్. రామస్వామికి 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు-2025'

**హన్మకొండ, నవంబర్ 15 (జై భీమ్ న్యూస్)**



కాకతీయ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగానికి చెందిన విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎన్. రామస్వామి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. బయోటెక్నాలజీ రంగంలో చేసిన విశిష్ట పరిశోధనలకు గుర్తింపుగా చెన్నైలోని సైంటిఫిక్ లారియేట్స్ కమిటీ నవంబర్ 14వ తేదీ ఆన్‌లైన్ వేదికగా ఆయనకు 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు-2025'ను ప్రకటించింది. దేశ-విదేశాలలో బయోటెక్నాలజీ పరిశోధనల్లో ఆచార్య రామస్వామి చేసిన సేవలు విశేష గుర్తింపు పొందాయి. ఇంతకుముందు కూడా ఆయన ఆంధ్రప్రదేశ్ సైంటిస్ట్ అవార్డు, అకాడమీ ఆఫ్ ప్లాంట్ సైన్సెస్ ఇండియా అవార్డు, స్టేట్ మైనారిటీస్ బెస్ట్ టీచర్ అవార్డు, అమెరికా సంయుక్త రాష్ట్రాల టాలెంటెడ్ సైంటిస్ట్ అవార్డు, టాలెంటెడ్ బయోటెక్నాలజిస్ట్ అవార్డు సహా అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలను అందుకున్నారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, బోధన-బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు ఆచార్య రామస్వామికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.
సంపాదకీయ గమనిక: బీసీలు, గీత కార్మికుల హక్కుల పోరాటాలు బలపడుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ, విద్యా ఘనతలు సమాజానికి స్ఫూర్తి. ప్రభుత్వం తక్షణ స్పందన చూపాలి.

# రూ.4,500కే జుక్కి కుట్టుమిషన్ - ఎస్‌ఎస్‌ఎస్‌ఓ ఫౌండేషన్ సబ్సిడీ పథకం

**రాజమండ్రి, నవంబర్ 15 (జై భీమ్ న్యూస్)**

పేద, మధ్య తరగతి మహిళలకు ఉపాధి అవకాశాలను అందించాలన్న లక్ష్యంతో SSSO ఫౌండేషన్ ప్రత్యేక సబ్సిడీ పథకాన్ని ప్రకటించింది. మార్కెట్లో సుమారు 8,000 విలువ చేసే నెంబర్ వన్ జుక్కి కుట్టు మిషన్‌ను కేవలం 4,500కు మాత్రమే మహిళలకు అందించనున్నట్లు ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ స్వర్ణలత తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించేందుకు రూపొందించిన ఈ స్కీమ్ కొద్ది రోజులపాటు మాత్రమే అందుబాటులో ఉండనుందని స్పష్టం చేశారు. కుట్టుమిషన్ కావాలనుకునే మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫౌండేషన్ పేర్కొంటూముందుగా ఎటువంటి మొత్తాన్ని చెల్లించాల్సిన అవసరం లేదని, మిషన్ అందుకున్న తర్వాతే రూ.4,500 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలకు సెల్: 9948621096 ఏపీ ఎన్.జి.ఓ డిపార్ట్మెంట్ ఎస్ఎస్ఎస్ఓ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ స్వర్ణలత, రాజమండ్రి ఒక ప్రకటనలో తెలిపారు.




# వ్యర్థాలను సంపదగా మార్చిన విద్యార్థులు హనుమకొండలో ప్రత్యేక ఎకో ప్రదర్శన

### విద్యార్థినులను అభినందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి






**హన్మకొండ, నవంబర్ 15 (జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లష్కర్ బజార్‌లోని జిల్లా సైన్స్ కేంద్రంలో "వేస్ట్ టు వెల్త్" అంశంపై ఎకో క్లబ్ విద్యార్థులు రూపొందించిన అలంకరణ, గృహోపయోగ వస్తువుల ప్రదర్శనను ముఖ్య అతిథులు సందర్శించారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించిన వారు, చిన్న వయస్సులోనే వాడిన వస్తువులను పారేయకుండా సేకరించి పునర్వినియోగం చేసుకునే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. ఏక వినియోగ ప్లాస్టిక్‌ను దూరం పెట్టి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆత్మకూరు, దామెర, ఐనవోలు, హనుమకొండ, హసన్‌పర్తి, కమలాపూర్, శాయంపేట మండలాలకు చెందిన 30 పాఠశాలలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు ఎం. ఉమ అధ్యక్షత వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ విద్యాసాగర్ మాట్లాడుతూ, ఇంటి వద్దే వ్యర్థాలను తగ్గించడం, తిరిగి వాడడం, రీసైక్లింగ్ చేయడం పర్యావరణ పరిరక్షణకు కీలకమని తెలిపారు. పాత వస్తువులను వినియోగించి హస్తకళలు, అలంకార వస్తువులు తయారు చేయడం పిల్లల సృజనాత్మకతను పెంచి, వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ప్రదర్శనను సందర్శించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విద్యార్థుల తయారీ సామర్థ్యాన్ని అభినందిస్తూ, వ్యర్థాలను పునర్వినియోగించుకునే నైపుణ్యాన్ని విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని సూచించారు. తరువాత జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ప్రథమ బహుమతి - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబాల విద్యార్థినులు బి. వైష్ణవి, బి. ప్రణీత ద్వితీయ బహుమతి - ప్రభుత్వ ఉన్నత పాఠశాల హనుమకొండ విద్యార్థులు బి. నవీన్, ఎం.డి. జుబేర్ తృతీయ బహుమతి - గురుకుల బాలికల కళాశాల ఎలుకతుర్తి విద్యార్థులు జి. ఫైజి, సి.హెచ్. హర్షిత. అదనంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లష్కర్ బజార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వడ్డేపల్లి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థినులు వైష్ణవి, ఝాన్సీ, ప్రణీతలను ప్రధానోపాధ్యాయులు రోజా రమణి, ఉపాధ్యాయులు ఐలేని నరసింహారెడ్డి, శ్రీనివాసచార్య, స్వరూపరాణి, శ్రీలత, రజిత, భారతి, అంజుమ్, లక్ష్మీలు అభినందించారు.

# భూగర్భ జలాల స్థాయిని పెంచడానికి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా. సత్య శారద
### దుగ్గొండి మండలంలో క్షేత్రస్థాయిలో నీటి పాండ్ల పరిశీలన



**జై భీమ్ న్యూస్ (వరంగల్/దుగ్గొండి)**

జిల్లాలో భూగర్భ జలాల స్థాయిని పెంచడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అన్నారు. శనివారం దుగ్గొండి మండలంలోని తొగర్రాయి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన నీటి పౌండ్‌ల నిర్మాణాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి సమర్థవంతంగా చేపట్టడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దుగ్గొండి మండలంలోని తొగర్రాయి గ్రామంలో జలశక్తి అభియాన్ పథకం లో భాగంగా రైతు కొత్తపల్లి రమేష్ భూమిలో నిర్మించిన ఫారం పాండ్‌ను పరిశీలించారు. రైతుతో మాట్లాడి పాండ్ ఉపయోగాలు, ప్రయోజనాలు తెలుసుకొని పథకం అమలు తీరును పరిశీలించి మాట్లాడుతూ జలశక్తి అభియాన్ పథకం కింద నీటిని ఒడిసిపట్టే కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టడం వల్ల జిల్లాకు కోటి రూపాయలు అవార్డు లభించిందని ఇట్టి ప్రతిభ పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ గత సంవత్సరం లాగే ఈసారి కూడా అవార్డు పొందడానికి ప్రస్తుతం పూర్తి చేసిన పద్ధతి లోనే పనులన్నింటినీ బాధ్యతాయుతంగా చేస్తూ అట్టి సమాచారాన్ని ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఫారం పాండ్ ద్వారా పత్తి పంటకు అందుతున్న నీటిని పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్ హార్టికల్చర్ ప్లాంటేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ, ఏ.పి.డి శ్రీవాణి, ఎం.పి.డి.ఓ అరుంధతి, ఏపీవో శ్రీనివాస్, ఈసీ రాజు, క్లస్టర్ టీ.ఏలు సుధాకర్, సురేష్, టీఏ బద్రు, పీ.ఎస్ వాణి, ఎఫ్ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# హైడ్రా అంటే అభయం.. ఎలాంటి భయం వద్దు

**హైడ్రాను ఆశ్రయించిన బోడుప్పల్ సుద్దకుంట చెరువు ప్రాంత నివాసితులు**
**ఎఫ్.టీ.ఎల్ పేరు చెప్పి భయపెడుతున్నారంటూ వివిధ విభాగాల అధికారులపై ఫిర్యాదు**
**అక్రమంగా ఇళ్లకు మార్కింగ్ వేసిన అధికారులపై చర్యలకు సిఫారసు**
**కమిషనర్ హామీతో ఎంతో ఊరట కలిగిందని స్థానికుల హర్షం**



**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

హైడ్రా అంటే అభయమని, హైడ్రా పేరుతో అపోహలు సృష్టించడం, ప్రజలను భయాందోళనలకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ హెచ్చరించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ కుంట (సుద్దకుంట చెరువు) చెంత ద్వారకానగర్ నివాసితుల ఫిర్యాదుల మేరకు కమిషనర్ శనివారం క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. సుమారు గంటపాటు అక్కడ పర్యటించి స్థానికులతో మాట్లాడి ప్రతి అంశాన్ని నివృత్తి చేశారు. అదే సమయంలో నిబంధనలకు విరుద్ధంగా చెరువుల పేరిట ఆందోళనలు కలిగించే వివిధ శాఖల అధికారులకు గట్టి ఆదేశాలు జారీ చేశారు. చెరువుల కబ్జాదారులపై చర్యలకు ఎట్టి పరిస్థితుల్లో వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. హైడ్రా పేరు చెప్పి వసూళ్లు చేస్తున్న ఘటనలు కూడా తమ దృష్టికి వస్తున్నాయని, అలాంటి విషయాలను సహించేది లేదన్నారు. సుద్దకుంట చెరువు చెంత తాము 30 ఏళ్ల క్రితం నుంచి ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నామని.. ఇప్పుడు మా నివాసాలు ఎఫ్టీఎల్ పరిధిలోకి వస్తున్నాయని హైడ్రా పేరు చెప్పి బెదిరిస్తున్నారు. హెచ్.ఎం.డి.ఏ, మున్సిపల్ స్థానిక అధికారులు ఎఫ్టీఎల్ మార్కింగ్ చేసి ఇనుప కడ్డీలు పాతి.. ఇళ్లపై నంబర్లు వేసి ఈ ఏడాది జులైలో మార్కింగ్ చేశారు. ఇదేమని అడిగితే హెచ్ ఎండీఏ, మున్సిపల్ అధికారులు మరింత భయాందోళనలు కలిగిస్తున్నారు. ఈ చెరువుకు 2014లో డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇచ్చి సర్వే చేసి ఎఫ్.టీ.ఎల్ హద్దు రాళ్లు పాతారు. వాటిని పట్టించుకోకుండా అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఎఫ్టీఎల్ హద్దులు మార్చివేశారు. నివాసాలలో చెరువు ఎఫ్టీఎల్ ఉన్నట్లుగా చూపించి ప్రజలను భయపెడుతున్నారు. దీనివల్ల నెలల తరబడిగా నిద్రలేని రాత్రులు గడుపుతున్నాం. ఎంతమంది అధికారులను కలిసినా సరైన సమాధానం రాలేదు.. దీంతో హైడ్రాకు వచ్చి ఫిర్యాదు చేస్తున్నాము అని హైడ్రా కమిషనర్ ముందు పలువురు స్థానికులు వాపోయారు. 1990లో ఈ చెరువుకు - నివాసాలకు మధ్య రోడ్డు వేసిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. అయినప్పటికీ రోడ్డును కూడా ఎఫ్టీఎల్ లో చూపించి ప్రజలలో భయం కలిగించారని అధికారులపై ఫిర్యాదు చేశారు. సుద్ధకుంటను పరిశీలించిన హైడ్రా కమిషనర్ స్థానికుల ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం సుద్ధకుంటను పరిశీలించారు. ఇళ్లపై వేసిన మార్కింగ్‌లను కమిషనర్ చూశారు. అక్రమంగా ఇళ్లపై మార్కింగ్ వేసి భయభ్రాంతులకు గురి చేసిన హెచ్.ఎం.డీ.ఏ, మున్సిపల్ అధికారులపై చర్యలకు సిఫారసు చేస్తామన్నారు. చెరువు చెంత ఉన్న నివాసాల వారికి ఎలాంటి చింత అవసరం లేదని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ చెరువుకు 2014లోనే 3.16 ఎకరాల మేర చెరువుందని హెచ్ఎం.డీ.ఏ వాళ్లు ప్రిలిమినరీ నోటిఫికేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. దాని ప్రకారమే చెరువు హద్దులు నిర్ణయించి కాపాడతామని హామీ ఇచ్చారు. చెరువు హద్దులు మార్చివేసి వేరొక వైపు చెరువు ఉన్నట్లుగా చూపించి ఇళ్లపై మార్కింగ్ వేసిన అధికారులపై హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్టీఎల్ పరిధిలోకి వస్తాయంటూ దాదాపు 48 ఇళ్లపై స్థానిక అధికారులు మార్కింగ్ చేయడాన్ని తప్పుబట్టారు. 30 ఏళ్ల నుంచి నివాసాలు ఉంటున్న వారి జోలికి వెళ్లడం ఏంటని ప్రశ్నించారు. ఇళ్లపై వేసిన మార్కింగులు వెంటనే తొలగించాలని ఆదేశించారు. హెచ్ఎండీఏ, మున్సిపల్ అధికారులు ప్రతిపాదించిన ఫైనల్ నోటిఫికేషన్ ప్రతిపాదనలు పక్కన పెట్టి, డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రకారమే ముందుకు వెళతామని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ స్పష్టం చేశారు.

**నివాసాల జోలికి హైడ్రా వెళ్లదు..**

2024వ సంవత్సరం జులై 19వ తేదీన హైడ్రాను ప్రభుత్వం తీసుకు వచ్చిందని.. ఈ తేదీకి ముందు నిర్మించి.. నివాసం ఉంటున్న ఇళ్ల జోలికి వెళ్లమని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ మరో సారి స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానం కూడా అదే అని పేర్కొన్నారు. చెరువుకు - నివాస ప్రాంతాలకు మధ్య 1990లోనే రహదారి నిర్మించినట్టు స్థానికులు చెబుతున్న విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నట్టు కమిషనర్ తెలిపారు. ఎవరైనా లేనిపోని గందరగోళం సృష్టించి హైడ్రా పేరిట బెదిరింపులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ హెచ్చరించారు. ప్రస్తుతం చెరువుల వద్ద మిగిలిన భూమిలోనే వాటి పునరుద్ధరణ, అభివృద్ధిని చేపడుతున్నామని స్పష్టం చేశారు. సుద్ధకుంట చెరువు పునరుద్ధరణ, బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి సంబంధిత అధికారులకు సిఫారసు చేస్తామని తెలిపారు. హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ ఇచ్చిన ఆదేశాలమేరకు ఇళ్లపై వేసిన మార్కింగులను హెచ్.ఎం.డీ.ఏ సంబంధిత అధికారులు తొలగించారు. దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కి ధన్యవాదాలు చెప్పారు. సంపాదకీయ గమనిక: విద్యార్థుల సృజనాత్మకత పర్యావరణ పరిరక్షణకు దోహదం. మహిళల స్వావలంబనకు సబ్సిడీలు స్ఫూర్తి. హైడ్రా చర్యలు ప్రజలకు అభయం ఇస్తున్నాయి.

## భక్తులతో కళకళలాడిన భద్రకాళి దేవాలయం



**వరంగల్, నవంబర్ 15 (జై భీమ్ న్యూస్)**

కార్తీక మాసం సందర్భంగా భద్రకాళి దేవస్థానంలో నిర్వహిస్తున్న కార్తీకదీపం కార్యక్రమంలో భాగంగా ఈరోజు భద్రకాళి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. ప్రత్యేక పూజలు, దీపారాధన, హారతీలు నిర్వహించగా, ఆలయ ప్రాంగణంలో భక్తులు నెయ్యి దీపాలను వెలిగిస్తూ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థాన అధికారులు భక్తులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. కార్తీకమాసం నెలరోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుందని ఆలయ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఆలయ ఈఓ రామల సునీత మాట్లాడుతూ కార్తీకమాసంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో అవసరమైన ఏర్పాట్లన్నీ చేసామని, భక్తులు శాంతిగా, సౌకర్యంగా దేవి దర్శనం చేసుకునేందుకు అదనపు సిబ్బందిని నియమించామని, పర్యావరణహిత దీపాల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని, ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హారతీలు జరుగుతాయని తెలిపారు. ఆలయాన్ని సందర్శించిన భక్తులు స్వామివారి సేవలు ప్రశంసిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

## నల్లబెల్లి పీహెచ్‌సీపై డీఎంహెచ్ఓ సాంబశివరావు ఆకస్మిక పరిశీలన



**నల్లబెల్లి, నవంబర్ 15 (జై భీమ్ న్యూస్)**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి. సాంబశివరావు నేడు నల్లబెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పర్యటించారు. సిబ్బంది హాజరు, ఐఎల్ఆర్‌లో వ్యాక్సినేషన్ నిల్వలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. ఆరోగ్య కార్యక్రమాలు సమయానికి పూర్తి చేసి, సంబంధిత డేటాను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. గర్భిణీలు, శిశువులకు అందే వ్యాధి నిరోధక టీకాలు ఆలస్యం లేకుండా అందించాల్సిన అవసరాన్ని ఆయన ప్రత్యేకంగా సూచించారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ప్రజల్లో అవగాహన పెంచాలని, ఎవరైనా అనారోగ్య సమస్యలు గుర్తించిన వెంటనే పరీక్షలు, చికిత్సలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. సంక్రమిత%-%అసంక్రమిత వ్యాధుల వ్యాప్తి నిరోధానికి విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. చలికాలం దృష్ట్యా ప్రజలకు తగిన ఆరోగ్య సూచనలు అందించాల్సిందిగా, ఆశా కార్యకర్తల నుండి వైద్యాధికారుల వరకు ఇంటింటి సర్వేలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. పీహెచ్‌సీ పరిధిలోని ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు రాకుండా ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, అలాగే వ్యాధులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి అవసరమైన చికిత్సలు అందించాలని సూచించారు. వైద్య సిబ్బంది తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సిసిఏ రూల్స్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ సాంబశివరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఆచార్య, సి.సి. నాగరాజు పాల్గొన్నారు.

## ఇ.ఆర్.ఓ లు, ఏ.ఆర్.ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శనివారం తెలంగాణలోని అన్ని ఇ.ఆర్.ఓ.లు, ఏ.ఆర్.ఓ.లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక తీవ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ - ఎస్.ఐ.ఆర్) కార్యక్రమం పురోగతి, అలాగే పెండింగ్‌లో ఉన్న ఎన్నికల సంబంధిత అంశాలను ఆయన సమీక్షించారు. వరంగల్ కలెక్టరేట్ నుండి జి.డబ్ల్యూ.ఎం.సీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, ఆర్‌డీఓ సుమా, తహశీల్దార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కట్టుబడి అమలు చేయాలని, ప్రతి దశలోనూ ఖచ్చితత్వం, జాగ్రత్త, సమయపాలన పాటించాల్సిందే అని ఆయన సూచించారు. ఎస్.ఐ.ఆర్ కు సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేసి, ఓటర్ జాబితా నాణ్యతను మరింత మెరుగుపర్చే దిశగా శ్రద్ధగా పనిచేయాలని సీఈఓ ఆదేశించారు. ఖచ్చితమైన, లోపరహిత ఓటర్ జాబితా ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.




## తల్లిదండ్రుల ఫిర్యాదులపై పరిశీలన - అన్నీ సరిగా ఉన్నట్లు అధికారుల స్పష్టత



**కమలాపూర్, నవంబర్ 15 (జై భీమ్ న్యూస్)**

వెంకటేశ్వరపల్లి అంగన్‌వాడి కేంద్రంలో అందిస్తున్న హాట్ కుక్డ్ మీల్ నాణ్యతపై కొందరు తల్లిదండ్రులు వ్యక్తం చేసిన సందేహాల నేపథ్యంలో సీడీపీఓ భీమదేవరపల్లి ఆదేశాలతో అధికారుల బృందం కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించింది. పరిశీలన అనంతరం అంగన్‌వాడి కేంద్రంలో అన్నీ సక్రమంగా ఉన్నాయని, ఆహార పంపిణీ, శానిటేషన్, పిల్లల సంరక్షణ విధానాల్లో ఎలాంటి లోపాలు లేవని అధికారులు తమ నివేదికలో స్పష్టం చేశారు. అక్కయ్యపాలెం నుంచి పంపుతున్న భోజనం రుచి, శుభ్రతపై వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలో గ్రామ పెద్దలు, సర్పంచ్, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారికి కూడా సమాచారం అందజేసిన విషయం తెలిసిందే. దీనితో అధికారులు స్వయంగా కేంద్రాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో హాట్ కుక్డ్ మీల్స్ మెనూ ప్రకారం సక్రమంగా వండుతున్నట్లు ఆహారం శుభ్రతగా నిల్వ చేసి పంపిణీ చేస్తున్నట్లు పిల్లలకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిమాణం ప్రభుత్వ ప్రమాణాలకు సరిపోతున్నట్లు అంగన్‌వాడి సిబ్బంది సమయానికి విధులు నిర్వహిస్తున్నట్లు అధికారులు ధృవీకరించారు. కేంద్రంలో ఎలాంటి నిర్లక్ష్యం లేదు. వంట, పంపిణీ, పిల్లల సంరక్షణ అన్ని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జరుగుతున్నాయని అధికారులు గ్రామస్థులకు తెలియజేశారు. అలాగే తల్లిదండ్రులు సూచించిన సూచనలను పరిగణనలోకి తీసుకొని, భవిష్యత్తులో ఆహారం మరింత రుచికరంగా, ఆకర్షణీయంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు, మహిళా గ్రూపులు, అంగన్‌వాడి వర్కర్లు, సహాయకులు కలిసి వినతిపత్రం సమర్పించగా, అధికారుల నివేదికతో గ్రామంలో నెలకొన్న సందేహాలు తొలగినట్లు తెలిపారు.

## కేటీఆర్ అధికారం కోల్పోయినా.. అహంకారం పోలేదు

**వరంగల్ కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్**



**హనుమకొండ: (జై భీమ్ న్యూస్)**

కేటీఆర్ అధికారం కోల్పోయినా అహంకారం కోల్పోలేదని అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని వరంగల్ కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్ అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కేటీఆర్ అహంభావంతో మాట్లాడటం సరికాదని సూచించారు. దేశానికే ఆదర్శవంతమైన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి పథకం, 21 వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలకు 500 బోనస్ వంటి పథకాలు కేటీఆర్ కళ్లకు కనిపించడం లేదా అని విమర్శించారు. ఉద్యమం చేసిన పార్టీ అని ప్రజలు రెండు సార్లు అధికారం ఇస్తే కల్వకుంట్ల కుటుంబం తెలంగాణపై పడి దోచుకున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎన్ని....ఇప్పుడు ఉన్న ఆస్తులు ఎన్నో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ ముందుగా తన చెల్లి కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఇంట్లో కుటుంబ సభ్యులనే ఒప్పించలేని స్థితిలో కేటీఆర్ ఉన్నాడని అన్నారు. కేటీఆర్ ముందు నీ ఇంటి వ్యవహారం చక్కదిద్దుకోని ఆతర్వాత ఇతరులను విమర్శించాలని సలహా ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు గెలిస్తే కేటీఆర్ ఓర్చుకోలేకపోవడం విచిత్రంగా ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాలంటే అంత అలుసా.. అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలపై విచారణ జరుగుతోందని, త్వరలోనే అందరి లెక్కలు తేల్చుతామని హెచ్చరించారు. కేసీఆర్ ఫ్యామిలీ దొంగ జిమ్మిక్కులను ప్రజలంతా గమనిస్తున్నారని హెచ్చరించారు.

## 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

**2030 నాటికి రాష్ట్రాన్ని ఆదిశగా తీర్చిదిద్దుతాం**
**ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,నవంబర్15(జై భీమ్ న్యూస్):**

గచ్చిబౌలి ఐఎస్బీ లో సమ్మిట్‌ను కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్, ఐఎస్‌బీ, ముంజాల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ కలిసి నిర్వహించిన 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న వేగవంతమైన మార్పులను తెలంగాణ తనకు అనుకూలంగా మార్చుకునే దిశగా పనిచేస్తుందన్నారు. ప్రపంచంలో గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతున్న సందర్భంలో నమ్మకమైన తయారీ కేంద్రాల కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోందని, ఇది తెలంగాణకు పెద్ద అవకాశమని అన్నారు. గతేడాది దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.5 లక్షల కోట్లను దాటడం, రక్షణ ఎగుమతులు 12 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ శక్తిని సూచిస్తోందని వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం కీలక భాగం కానుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కి పైగా అంతర్జాతీయ, జాతీయ ఏరోస్పేస్ డిఫెన్స్ కంపెనీలు, 1,500కి పైగా ఎంఎస్ఎంఈలు తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి తీసుకెళ్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023%-%24లో రూ.15,900 కోట్లుగా ఉండగా, 2024%-%25లో తొలి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల విజయాన్ని చూపిస్తోందని మంత్రి చెప్పారు. ఆదిభట్లలో టాటా, సాఫ్రాన్ రూ.425 కోట్ల విలువైన యంత్రాంగం ఇటీవల ప్రారంభమైందని, త్వరలోనే జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ రూ.800 కోట్లతో యూఏవీ తయారీ కేంద్రం, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ రూ.500 కోట్లతో డిఫెన్స్ ఫెసిలిటీ కూడా ప్రారంభంకానున్నాయని వెల్లడించారు. ఇంకా పలువురు దిగ్గజ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయని మంత్రి తెలిపారు.

# ప్రభుత్వ సహకార సంఘాలు బలోపేతం చేసుకోవాలి





## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**జై భీమ్ న్యూస్ (పరకాల)**

సహకార సంఘాలు బలంగా ఉంటేనే రైతులు ఆనందంగా ఉంటారని, ప్రభుత్వ సహకార సంఘాలు బలోపేతం చేసుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం పెంచికలపేట పిఎసిఎస్ ఆధ్వర్యంలో నీరుకుల్ల గ్రామంలోని కందిబండ వద్ద ధాన్యం సేకరణ డ్రై షెడ్‌కు భూమి పూజ, ఫర్టిలైజర్ గోదాం డ్రై షెడ్ కార్యాలయమునకు భూమి పూజ చేశారు. అలాగే పిఎసిఎస్ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పెంచికలపేట గ్రామంలో, 72వ అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా పిఎసిఎస్ పెంచికల పేట నూతన భవనం ప్రారంభోత్సవం (నీరుకుళ్ళ లో) టీ.క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా జెండాను ఆవిష్కరించి, ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మనకు మనం అభివృద్ధి చేసుకునే వ్యవస్థ సహకార వ్యవస్థ అని, వ్యవసాయ రంగానికి సహకార వ్యవస్థ చాలా అవసరం అన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి వ్యవసాయంపై ఆధారపడి ఉందని, సహకార వ్యవస్థ ద్వారానే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, బ్యాంకింగ్, తదితర సేవలు అందిస్తున్నారన్నారు. ఇదే పూర్తిగా తీసుకొని డ్వాక్రా గ్రూపులను చేయించి ప్రోత్సహించి, మహిళా బ్యాంకులు, మహిళా సాధికార లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. మహిళల ఆర్థిక వ్యవస్థ పరకాల మహిళా డైరీ ఏర్పాటుకు కృషి చేస్తుందని, రైతు కుటుంబాలు గౌరవంగా ఉండాలంటే, సహకార సంఘాలు బలోపేతం కావలసి ఉందన్నారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలను అందించడం, రైతులకు సాగు విధానం, ఆధునిక వ్యవసాయం, తదితరా అంశాలకు సహకార సంఘాలు తోడ్పడతాయన్నారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకోవాలని, సకాలంలో పెంచికలపేట పిఎసిఎస్ భవనాన్ని పూర్తిచేసి, రైతులకు ఉపయోగపడేలా కృషి చేసినందుకు పాలకవర్గాన్ని అభినందించారు. అభివృద్ధిలో రాజకీయాల్లో వద్దు అని, పనిచేసే వారికి రాజకీయాలకతీతంగా ప్రోత్సహిస్తాను అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చేస్తున్న ప్రతి పనికి అధికారుల సహకారం ఉండడం వలనే ముందుకు పోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఓ సంజీవరెడ్డి, నాబార్డ్ డిడిఎం చంద్రశేఖర్, డీసీసీబీ సీఈవో వజీర్ సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే నాయిని





**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని హన్మకొండ ప్రాంతంలోగల ప్రభుత్వ పాఠశాలను ఈ రోజు నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు, నాణ్యత సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారంలో తప్పనిసరిగా నాణ్యత లోపంలేకుండా చూడాలని పాఠశాల సిబ్బందికి తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు, విద్యార్థుల నైపుణ్యాన్ని అభినందించి ఇలాంటి ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సాహించాలని వీరికి ప్రభుత్వం ద్వారా ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికైన నేను సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ తో పాటు జి.డబ్ల్యూ.ఎం.సీ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ అబుబకర్, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పారిశ్రామిక ప్రతినిధులతో సిఎం చంద్రబాబు బిజీ

**విశాఖపట్టణం,నవంబర్14(జై భీమ్ న్యూస్) :**

విశాఖపట్టణంలో రేపు, ఎల్లుండి జరగనున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి కీలక వేదికగా మారనుంది. సీఐఐ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి ముందుగా, ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోని ప్రముఖ కంపెనీల చైర్మన్లు, సీఈఓలు, విదేశీ రాయబారులతో భేటీ కానున్నారు. సాయంత్రం వివిధ కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకోనున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించి, ఉపాధి అవకాశాలను సృష్టించే లక్ష్యంతో జరుగుతుంది. విశాఖ ఆర్థిక ప్రాంతంలో పారిశ్రామిక వృద్ధికి ఈ సదస్సు ఊతమిస్తుంది.ఉదయం 10 గంటలకు నోవోటెల్ హొటల్‌లో ఇండియా-యూరప్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై పారిశ్రామిక ప్రతినిధులతో చర్చిస్తారు. "పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్: ఇండియా-యూరప్ కోఆపరేషన్ ఫర్ సస్టైనబుల్ గ్రోత్" అనే అంశంపై ఈ చర్చలు రాష్ట్రంలో పర్యావరణ హిత పరిశ్రమల అభివృద్ధికి దోహదపడతాయి. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో భేటీలు రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులను పెంచే అవకాశం కల్పిస్తాయి. సీఎం చంద్రబాబు ఎస్పీపీ పంప్స్ ఎండీ అలోక్ కిర్లోస్కర్, రెన్యూ పవర్ చైర్మన్ సుమిత్ సిన్హా, మురుగప్ప గ్రూప్ చైర్మన్ అరుణ్ అలగప్పన్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చైర్మన్ రాహుల్ ముంజాల్ వంటి ప్రముఖులతో సమావేశమవుతారు. ఈ భేటీలు రాష్ట్రంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిన్యూవబుల్ ఎనర్జీ, టెక్నాలజీ రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేస్తాయి. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని, విశాఖ ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశాలను వివరిస్తారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దిశానిర్దేశం చేస్తుంది.సీఐఐ నేషనల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో చంద్రబాబు హాజరై, రాష్ట్ర పారిశ్రామిక విధానాలను ప్రముఖులతో చర్చిస్తారు. ఈ సదస్సు ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విశాఖలో జరిగే ఈ కార్యక్రమాలు రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో కొత్త అధ్యాయాన్ని తెరుస్తాయి.

# తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

### పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్
### సీపీ సజ్జనార్? ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్

**హైదరాబాద్,నవంబర్14(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్‌సైట్ హ్యాకింగ్‌పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులుగా బీడీజీ స్లాట్ బెట్టింగ్ సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్‌పై సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

# ఐరాసాలో సంస్కరణలు చేయాలి

### మరింత పారదర్శకంగా పని చేయాలి
### ఐరాసా భారత రాయబారి పర్వతనేని హరీశ్
### ఆఫ్రికా ఖండానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలి
### 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఎందుకు?

**న్యూఢిల్లీ, నవంబర్15(జై భీమ్ న్యూస్):**

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేయాలని భారత్ మరోసారి డిమాండ్ చేసింది. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీలకు దేశాలను ఎంపిక చేసే ప్రక్రియలో మరింత పారదర్శకత అవసరమని పేర్కొంది. భద్రతా మండలి ఉగ్రవాద వ్యతిరేక కమిటీ వైస్ ఛైర్ హొదాతో పాటు తాలిబన్లపై ఆంక్షల కమిటీకి ఛైర్ హొదాలో పాకిస్థాన్ ఉండటాన్ని ఉద్దేశించి ఐరాసలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఐరాస భద్రతామండలి పని విధానాల'పై న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హొదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు ఇవ్వకూడదని అన్నారు. స్వార్థపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండ్డే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతామండలి శాశ్వత సభ్యదేశాల సంఖ్యను మరింత పెంచితే, దాని పనితీరు మరింత ప్రభావవంతంగా, జవాబుదారీగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. భద్రతామండలి ఆధ్వర్యంలోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు పెద్దసంఖ్యలో బలగాలను భారత్ సమకూరుస్తోందని ఆయన గుర్తు చేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు."ఐరాస భద్రతా మండలి నిర్మాణ స్వరూపానికి కాలం చెల్లింది. ప్రస్తుత భౌగోళికపరమైన వాస్తవికతలు, అంతగా ప్రాతినిధ్యం దక్కని ప్రాంతాలకు, ఖండాలకు మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. ఆఫ్రికా ఖండానికి ఆ అవకాశమిస్తే భారత్ తప్పకుండా సహకరిస్తుంది. చాలా ప్రపంచ దేశాలు కూడా ఇదే కోరుకుంటున్నాయి. యావత్ ప్రపంచాన్ని కలుపుకుపోయే, సమర్థమైన భద్రతా మండలిని ప్రపంచం కోరుకుంటోంది. ఇప్పటిదాకా భద్రతామండలిలో ఆఫ్రికాకు చాలా అన్యాయం జరిగింది. ఆ ఖండానికి సముచిత స్థానం దక్కలేదు. మండలిలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో మూడు దేశాలు ఆఫ్రికా ఖండం నుంచే ఉంటున్నాయి. దీనివల్ల ఆఫ్రికాకు ఎలాంటి ప్రయోజనం దక్కదు. ఆ ఖండానికి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లభిస్తేనే అసలైన న్యాయం జరిగినట్టుగా భావిస్తాం" అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు."భద్రతా మండలి పరిశీలనకు వచ్చే అంతర్జాతీయ అంశాలపై నిర్ణీత గడువుల్లోగా సమీక్షలు పూర్తయ్యేలా చూడాలి. భద్రతా మండలి అనుబంధ విభాగాల పనితీరులోనూ పారదర్శకతను పెంచాలి. ఐరాసలోని ఇతర విభాగాలతో పాటు ఐరాస సర్వసభ్య సమావేశంతో 'మండలి' సమన్వయం పెరగాలి. కొన్ని అంశాలను చర్చ కోసం లిస్టింగ్ చేయమని భద్రతామండలిని పలు దేశాలు కోరుతుంటాయి. కానీ ఆ విన్నపాలు తిరస్కరణకు గురవుతుంటాయి. ఇలా ఎందుకు జరిగిందనే కారణాన్ని తెలుసుకునే అవకాశం మండలి సభ్య దేశాలకు మినహా ఇతర దేశాలకు ఉండకపోవడం సరికాదు. ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై ఐరాస సర్వసభ్య సమావేశంలో నామమాత్రపు చర్చ జరిపి వదిలేయకూడదు. ఆ నివేదికను మండలి పనితీరుకు గీటురాయిగా పరిగణించాలి. నివేదికను ఆ కోణంలోనే విశ్లేషణాత్మకంగా తయారు చేయించాలి" అని పర్వతనేని హరీశ్ కోరారు.

# అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశాను

### సినీ నటుడు రానా దగ్గుబాటి వెల్లడి
### బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో సిట్ విచారణ

**హైదరాబాద్,నవంబర్14(జై భీమ్ న్యూస్) :**

హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో సినీ నటుడు రానా దగ్గుబాటి సిట్ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేసింది. ఇవాళ సీఐడీ సిట్ విచారణకు యాంకర్ విష్ణుప్రియ సైతం వచ్చారు. బెట్టింగ్ యాప్ ప్రచారానికి సంబంధించి విష్ణుప్రియను సిట్ అధికారులు ప్రశ్నించారు.బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో రానాను దాదాపు గంటన్నర పాటు సీఐడీ అధికారులు పలు కోణాల్లో ప్రశ్నించినట్లు ప్రశ్నించారు. అనుమతి ఉన్న యాప్ అని తెలిశాకే ప్రచారం చేశానట్లు రానా అధికారులకు చెప్పినట్లు తెలిపారు. ఆ యాప్ గురించి తన న్యాయ బృందం విచారణ చేసిందని వెల్లడించారు. దీనిపై సీఐడీ అధికారులకు పూర్తిగా వివరించినట్లు పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రముఖ సినీతారలు, సెలబ్రిటీలు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు పోలీస్?స్టేషన్?లలో కేసులు నమోదయ్యాయి. దీంతో వాటి విచారణకు తెలంగాణ సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్ దేవరకొండతో పాటు సినీ నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, విష్ణుప్రియ, సిరి హనుమంత్ సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రెటీలను సిట్ అధికారులు విచారణ చేశారు. అందులో విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌ను సిట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

# అమెరికాలో తెలంగాణ కనెక్ట్స్ కార్యక్రమం

### రాష్ట్రానికి పెట్టుబడులు లక్ష్యంగా ముందుకు

**హైదరాబాద్,నవంబర్15(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో అమెరికాలోని పలు నగరాల్లో తెలంగాణ కనెక్ట్స్ 2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీన్ని లక్ష్యం విదేశాలలో ఉన్న పెద్ద పెట్టుబడిదారులను, అక్కడ స్థిరపడిన తెలుగు ఎన్నారైలను తెలంగాణంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించడమే. తెలంగాణ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోంది, ఇక్కడ పెట్టుబడులు పెడితే ఎంత లాభం ఉంటుందో ఈ కార్యక్రమాల్లో వివరిస్తున్నారు. ఈ కార్యక్రమం అమెరికాలోని న్యూ మెక్సికో, న్యూజెర్సీ, వర్జీనియా, నార్త్ కరోలినా నగరాలలో జరుగుతుంది. నవంబర్ 21 న్యూ మెక్సికో, నవంబర్ 25న న్యూజెర్సీ, నవంబర్ 29న వర్జీనియా, డిసెంబర్ 2 నార్త్ కరోలినాలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. డిసెంబర్ 6న అట్లాంటాలో పెద్ద సదస్సు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్, జార్జియాలోని భారత కాన్సుల్ జనరల్ రమేష్ బాబు లక్ష్మణన్ హాజరుకానున్నారు. డాక్టర్ ఖాన్ తమ ప్రసంగంలో తెలంగాణలో ఉన్న పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని వివరిస్తారు. రాష్ట్రంలో వేగంగా విస్తరిస్తున్న పారిశ్రామిక, ఆర్థిక రంగాలతో లోతైన సహకారాన్ని పెంచేందుకు ఆయన ప్రోత్సహిస్తారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలోనే అత్యంత ప్రగతిశీల, వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో తెలంగాణ ఒకటిగా అవతరించిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రం పెట్టుబడిదారులకు ముఖ్యమైన ప్రయోజనాలను అందిస్తోంది.

# ఐబొమ్మ నిర్వాహకుడు అరెస్ట్..

టాలీవుడ్ నిర్మాతలకి కొన్నాళ్లుగా చుక్కలు చూపిస్తున్న వెబ్‌సైట్ ఐబొమ్మ. ముఖ్యంగా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని విచ్చలవిడిగా ఆన్‌లైన్‌లో తమ వెబ్‌సైట్‌లో పెట్టేస్తుంది ఐబొమ్మ. ఎన్నిసార్లు నిర్మాతలు దీనిపై ఫిర్యాదు చేసినా ఇప్పటివరకూ ఐబొమ్మ కీలక నిర్వాహకుల్ని మాత్రం పోలీసులు పట్టుకోలేకపోయారు. అయితే తాజాగా ఈ కేసులో బిగ్గెస్ట్ బ్రేక్ వచ్చింది. ఐబొమ్మ కీలక నిర్వాహకులు ఇమ్మడి రవిని తాజాగా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దమ్ముంటే పట్టుకోరా షెకావత్.. పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్".. అనే డైలాగ్ పుష్ప 2లో ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. అయితే ఇదే రేంజ్‌లో తెలంగాణ పోలీసులకి గతంలో ఐబొమ్మ వార్నింగ్ ఇచ్చింది. మమ్మల్ని పట్టుకోవాలని చూస్తే మా దగ్గరున్న ఎంతోమంది సమాచారాన్ని లీక్ చేస్తామంటూ పోలీసులకే ఓపెన్ వార్నింగ్ ఇచ్చారు ఐబొమ్మ నిర్వాహకులు.అయితే ఈ వార్నింగ్‌ని అంతే సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ పోలీసులు అప్పటి నుంచి ఐబొమ్మ నిర్వాహకుల్ని పట్టుకోవడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తానికి ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. కూకట్‌పల్లిలో అతడ్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కరేబియన్ దీవుల్లో ఉంటూ ఐబొమ్మ వెబ్‌సైట్‌ని నిర్వహిస్తున్న రవి.. నిన్న ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు పక్కా స్కెచ్‌తో రవిని అరెస్ట్ చేశారు. ఐబొమ్మ వెబ్‌సైట్ ద్వారా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని రవి ఆన్‌లైన్‌లో పెడుతున్నాడు. రవి తన భార్యతో విడిపోయి ఒంటరిగా ఉంటున్నట్లు సమాచారం. ఇక రవి అకౌంట్‌లో ఉన్న రూ.3 కోట్లను పోలీసులు ఫ్రీజ్ చేశారట. తెలుగు సినీ నిర్మాతల ఫిర్యాదుతోనే ఈ అరెస్ట్ జరిగింది. దమ్ముంటే పట్టుకోవాలంటూ గతంలో పోలీసులకి కూడా రవి సవాల్ చేశాడు. ప్రస్తుతం సర్వర్లలో ఉన్న పైరసి కంటెంట్‌ని పోలీసులు చెక్ చేస్తున్నారు. గతంలో తమ వెబ్‌సైట్ ద్వారా పోలీసులకి ఐబొమ్మ నిర్వాహకులు వార్నింగ్ ఇచ్చారు. "సినీ ఇండస్ట్రీలో కొంతమంది మాపై పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ మేం ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజులు, సబ్‌స్క్రిప్షన్లు వసూలు చేయడం లేదు. మా సైట్లో అన్ని సినిమాలు ఉచితంగానే చూడొచ్చు. హీరోలకు వందల కోట్ల రూపాయలు రెమ్యునరేషన్లు ఇస్తున్నారు. విలాసవంతమైన ట్రిప్పులు నిర్వహించి వాటి భారాన్ని సామన్యులపై వేస్తారా. సినీ ఇండస్ట్రీ నష్టాలకు కారణం మేం కానే కాదు.. నిర్మాతలు, హీరోలే దీనికి కారణం. సినిమా బడ్జెట్లో ఎక్కువ శాతం హీరోల రెమ్యునరేషన్లకే వెళ్లిపోతుంది. విదేశాల్లో షూటింగుల పేరుతో బడ్జెట్‌ని విపరీతంగా పెంచేస్తున్నారు. అదే ఇండియాలో షూటింగ్ చేస్తే ఖర్చు తగ్గుతుంది. అనవసర ఖర్చు పెట్టేసి దాని రికవరీ కోసం ప్రేక్షకుల్ని ఇబ్బంది పెట్టడం ఎందుకు. చావుకి భయపడని వాడు దేనికీ భయపడడు. మేం ఎక్కడున్నా భారతీయుల కోసం మరీ ముఖ్యంగా తెలుగు వాళ్ల కోసం పనిచేస్తూనే ఉంటాం" అంటూ ఐబొమ్మ పోస్ట్ పెట్టింది.




# బలవంతంగా సీన్స్ చేయించారు



టాలీవుడ్ నటి చాందిని చౌదరి కెరీర్ ప్రారంభంలో ఒక సినిమా యూనిట్ తనపై ఇంటిమేట్ సీన్ చేయాలని బలవంతం చేసిన అనుభవాన్ని బయట పెట్టింది. కథ చెప్పేటప్పుడు కిస్ సీన్ చెప్పలేదని, షూటింగ్‌కు వెళ్లాక ఒక్కసారిగా ఒత్తిడి తెచ్చారని ఆమె తెలిపింది. 'అర్జున్ రెడ్డి' హిట్ కావడంతో అలాంటి సీన్ పెడితే సినిమాకు హైప్ వస్తుందని టీమ్ చెప్పిందట. చేయకపోతే అన్‌ప్రొఫెషనల్‌గా భావిస్తారనే భయం కూడా పెట్టారట. అదృష్టంగా హీరో ఆ సీన్ చేయనని ముందే చెప్పడంతో తనకు రిలీఫ్ దొరికిందని చెప్పింది. నటి కన్సెంట్‌కి ప్రాధాన్యత ఇవ్వాలని నెటిజన్లు ఆమెకు మద్దతు ఇస్తున్నారు.షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమ్ తెచ్చుకుని సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అచ్చ తెలుగు అమ్మాయి చాందినీ చౌదరి . 2013లో వచ్చిన 'మధురం' షార్ట్ ఫిల్మ్‌లో ఆమె నటన చూసిన ముళ్లపూడి వరా, కె.రాఘవేంద్రరావు 'కుందనపు బొమ్మ' అనే మూవీలో అవకావమిచ్చారు. కొన్ని కారణాల వల్ల ఆ సినిమా ఆలస్యమై 2015 జనవరిలో ప్రారంభమైంది. దీంతో అదే ఏడాది 'కేటుగాడు' చిత్రంతో టాలీవుడ్‌కి హీరోయిన్‌గా పరిచయమైంది. అంతకుముందు ఆమె లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాల్లో చిన్న పాత్రలు పోషించింది. ఆ తరువాత బ్రహ్మోత్సవం, శమంతకమణి సినిమాల్లో కూడా నటించింది. 2020లో సుహాస్ సరసన 'కలర్ ఫోటో' సినిమాలో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సమ్మతమే, గామి, మ్యూజిక్ షాప్ మూర్తి, యేవమ్, డాకు మహరాజ్ చిత్రాల్లోనూ నటించి మెప్పించింది.తాజాగా 'సంతాన ప్రాప్తిరస్తు' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఓ సినిమా షూటింగ్ సందర్భంగా ఇంటిమేట్ సీన్స్ చేయాలని తనను ఎలా బలవంతం చేశారో చెప్పుకొచ్చింది. "నాకు కథ చెప్పినప్పుడు ఎక్కడా రొమాన్స్ సీన్స్ గురించి చెప్పలేదు. అది నాకు రెండో సినిమా మాత్రమే. కథ నచ్చి ఓకే చేశా. కానీ షూటింగ్‌కి వెళ్లాక కిస్ సీన్ చేయాలని చెప్పడంతో షాకయ్యా. ఆ టైమ్‌లో అర్జున్ రెడ్డి బ్లాక్‌బస్టర్ అవడంతో మా టీమ్‌కి కూడా అలాంటి సీన్స్ పెడితే మూవీకి హైప్ వస్తుందని అనిపించింది. 'ఇది ట్రెండ్%ా% ఇలా చేస్తే సినిమా బాగా వర్కౌట్ అవుతుంది' అంటూ నన్ను ఒత్తిడి చేయడం మొదలుపెట్టారు. చెప్పినట్లు చేయకపోతే కొత్త అమ్మాయి మాట వినడం లేదన్న ప్రచారం జరిగి కెరీర్‌కి ఇబ్బంద కలుగుతుందని భయపెట్టారు. ఆ సమయంలో ఎంతో మానసిక ఒత్తిడి అనుభవించా. సినిమా ఇండస్ట్రీలోకి అప్పుడే కొత్తగా రావడంతో నా పేరు చెడిపోతుందేమోననిచాలా టెన్షన్ పడ్డా".అయితే కెరీర్ గురించి ఆలోచించుకుని నేను ఆ సీన్ చేయాలా వద్దా అన్న సందిగ్ధంలో ఉండగా ఆ హీరో నా కంఫర్ట్‌ని ఆలోచించుకుని తానే ఆ సీన చేయనని చెప్పేశాడు. అసలు తాను అలా చెబుతాడని నేను అనుకోలేదు. అతడి మాటతో నేను ఊపిరి పీల్చుకున్నాను. హీరో ఆ నిర్ణయం తీసుకోకపోతే నేను బలవంతంగా అయినా ఆ సీన్ చేయాల్సి వచ్చేది" అని చాందిని భావోద్వేగంతో చెప్పింది. ఆ అనుభవం తర్వాత తాను ఏ సినిమా చేయడానికైనా ముందు ప్రతి సీన్ గురించి వివరంగా అడుగుతానని, షూటింగ్ సమయంలో సీన్ మార్చి చెబితే నో చెప్పేస్తానని వెల్లడించింది. ప్రేక్షకులు ఎప్పుడూ కంటెంట్‌ని చూస్తారు. కేవలం కిస్ సీన్లు, రొమాన్స్ సీన్లు ఉంటేనే సినిమా హిట్ అవుతుంది అనుకోవడం కరెక్ట్ కాదు' అని చాందిని స్టేట్‌మెంట్ ఇచ్చింది. చాందిని కామెంట్స్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# రాజమౌళి నుంచి చాలా నేర్చుకుంటున్నా



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 గురించిన ప్రతి అప్‌డేట్ వెబ్‌లో హాట్ టాపిక్‌గా మారిపోతోంది. ఈ చిత్రం కేవలం టాలీవుడ్‌కే కాదు, ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలుస్తుందనే అంచనాలు మొదటి రోజు నుంచే ఏర్పడ్డాయి.తాజా సమాచారం ప్రకారం, నవంబర్ 15వ తేదీ సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ నుంచి ఈ చిత్రానికి సంబంధించిన గ్రాండ్ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను అతి ఘనంగా నిర్వహించనున్నారు మేకర్స్. ఈ వేడుకకు దేశం నలుమూలల నుండి అభిమానులు హాజరుకానుండగా, సుమారు 50,000 మందికి పైగా ప్రేక్షకులు ప్రత్యక్షంగా పాల్గొననున్నారని అంచనా. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో అందరికీ చేరవేయడం కోసం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌లు జియో సినిమా మరియు హాట్‌స్టార్‌లు ఈ ప్రత్యక్ష ప్రసార హక్కులను సొంతం చేసుకున్నాయి. రామోజీ ఫిల్మ్ సిటీ మొత్తం ఈవెంట్ కోసం ప్రత్యేకంగా అలంకరించబడుతున్నదని, దేశంలోనే అతి పెద్ద ప్రీ-టీజర్ లాంచ్ ఈవెంట్‌గా నిలవబోతోందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.తాజాగా ప్రియాంక చోప్రా తన అభిమానులతో "ఆస్క్ మీ ఎనీథింగ్" సెషన్‌లో పాల్గొని, కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది. ముఖ్యంగా దర్శకుడు రాజమౌళి గారితో పనిచేయడం తన కెరీర్‌లో ఒక గొప్ప అనుభవమని చెప్పిన ఆమె, ఆయన సహకారంతో తాను తెలుగు భాషను చాలా క్లియర్‌గా మాట్లాడగలుగుతున్నానని ఆనందం వ్యక్తం చేసింది.తెలుగు తన మాతృభాష కాకపోయినా, తన డైలాగ్స్ తానే చెప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నానని, రాజమౌళి గారి పర్యవేక్షణలో తాను చాలా నేర్చుకుంటున్నానని ప్రియాంక తెలిపారు. ఆమె మాటల్లో, "రాజమౌళి సర్ ఒక విజనరీ. ఆయన సెట్‌లో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరు ఆయన చెప్పిన మాటకు ప్రాధాన్యత ఇస్తారు. ఆయన అనుమతి లేకుండా ఎవరూ సినిమాలోని ఒక్క సీన్ గురించీ బయటకు చెప్పరు," అని చెప్పింది. అయితే, గతంలో ప్రభాస్ %-% రానా లాంటి హీరోలు బాహుబలి సెట్లో, అలాగే ఎన్టీఆర్ %-% రామ్ చరణ్ లాంటి స్టార్స్ ఆర్ఆర్ఆర్ షూటింగ్ సమయంలో కూడా ఒక్క విషయం బయటకు వెల్లడించలేదు. కానీ ఈసారి మాత్రం, ఎస్ఎస్ఎంబీ 29 విషయంలో గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రా కొన్ని రహస్య విషయాలను బయటపెడుతుండటంతో ఫ్యాన్స్‌లో భారీ కుతూహలాన్ని రేకెత్తిస్తోంది.

# రాజమౌళి ఇవ్వబోయే సర్ప్రైజు ఇవ్వనున్నడా

ఇంకొన్ని గంటల్లో ఇండియాస్ బిగ్గెస్ట్, మోస్ట్ అవైటెడ్ మూవీకి సంబధించిన తొలి ప్రమోషనల్ ఈవెంట్ జరగబోతోంది. రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు నటిస్తున్న సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను రామోజీ ఫిలిం సిటీలో లాంచ్ చేయబోతున్నారు. ఐతే ఇందులో టైటిల్, ఫస్ట్ లుక్, గ్లింప్స్ లాంచ్ చేస్తారు అన్నది మీడియా అంచనా మాత్రమే. ఈ ఈవెంట్లో పంచుకోబోయే విశేషాలు ఏంటి అన్నది స్పష్టంగా టీం నుంచి ఏ సమాచారం లేదు. గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ అంటున్నారు తప్ప.. ఇందులో ఏం లాంచ్ చేయబోతున్నారు.. ఈవెంట్‌కు సంబంధించిన పూర్తి విశేషాలు ఏంటి అన్నది చెప్పడం లేదు. నేరుగా ఈవెంట్లోనే ప్రేక్షకులకు పెద్ద సర్ప్రైజ్ ఇవ్వబోతున్నారనే చర్చ జరుగుతోంది. మామూలుగా తన కొత్త సినిమా మొదలయ్యేటపుడు ప్రెస్ మీట్ పెట్టి విశేషాలను పంచుకోవడం రాజమౌళికి అలవాటు. కానీ మహేష్ సినిమా విషయంలో మాత్రం అలా చేయలేదు. సైలెంటుగా షూట్ మొదలుపెట్టేశాడు. కొన్ని నెలల పాటు దేశ విదేశాల్లో చిత్రీకరణ జరిపారు. ఏ వేదిక మీదా సినిమా గురించి విశేషాలు పంచుకోలేదు. ఇప్పుడు ఈ భారీ ఈవెంట్ ద్వారా స్పెషల్ కంటెంట్ రిలీజ్ చేయడానికి రెడీ అయ్యారు. ఈ ఈవెంట్‌కు వారం ముందు మొదలుపెట్టి విలన్ పృథ్వీరాజ్ సుకుమారన్, హీరోయిన్ ప్రియాంక చోప్రాల ఫస్ట్ లుక్స్, ఒక పాట రిలీజ్ చేశారు. ఇవి అభిమానులకు పెద్ద సర్ప్రైజులే. ఐతే నేరుగా సోషల్ మీడియాలో ఇంత కంటెంట్ ఇచ్చినపుడు.. జస్ట్ టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ లాంచ్ చేయడానికి ఇంత పెద్ద ఈవెంట్ చేస్తారా అన్నది డౌట్. ఈ ఈవెంట్ స్కేల్‌ను బట్టి చూస్తే వీటికి మించి స్పెషల్ కంటెంట్ ఏదో ఉంటుందనే అనుకుంటున్నారు. బహుశా పెద్ద టీజర్ లాంటిదే రిలీజ్ చేయొచ్చు. అలాగే సినిమా కోసం తాము చేసిన కసరత్తు గురించి.. సినిమా కాన్సెప్ట్ గురించి ఏమైనా కంటెంట్ రిలీజ్ చేయొచ్చు. మేకింగ్ వీడియోను కూడా పంచుకునే ఛాన్సుంది. ఏం చేసినా.. మైండ్ బ్లోయింగ్ అనేలానే ఉంటుందని.. ఈ రోజు రాత్రికి ఇండియన్ సోషల్ మీడియా అంతా ఈ సినిమా ముచ్చట్లతోనే హోరెత్తిపోవడం ఖాయమని అంచనా వేస్తున్నారు.

